


# నవభూమి

## జిల్లా అనుబంధం

26 ఫిబ్రవరి,2025 బుధవారం పేజిలు:9

www.epaper.navabhoomi.in


# మార్చి 31 లోపు ఎల్ఆర్ఎస్ దరఖాస్తులను పరిష్కరించాలి

- జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్
- టౌన్ ప్లానింగ్, రెవెన్యూ, నీటిపారుదల శాఖ అధికారులతో ప్రత్యేక బృందాలు ఏర్పాటు
- నీటి వనరుల వివరాలను రికార్డుల ప్రకారం పటిష్టంగా నమోదు చేయాలి
- ఎల్ఆర్ఎస్‌పై సమీక్షించిన జిల్లా కలెక్టర్







**ఖమ్మం నవభూమి బ్యూరో, ఫిబ్రవరి 25:** మార్చి 31 లోపు ఎల్.ఆర్.ఎస్. దరఖాస్తులను పరిష్కరించాలని జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్ అన్నారు. మంగళవారం జిల్లా కలెక్టర్, ఖమ్మం నగరపాలక సంస్థ కార్యాలయంలో ఎల్.ఆర్.ఎస్. పై నగరపాలక సంస్థ కమీషనర్ అభిషేక్ అగస్త్యతో కలిసి సంబంధిత అధికారులతో సమీక్షించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్ మాట్లాడుతూ టౌన్ ప్లానింగ్, సుడా, కార్పొరేషన్ అధికారులు సమన్వయంతో ఎల్.ఆర్.ఎస్. దరఖాస్తులను ప్రాసెస్ చేసి పరిష్కరించాలని, రెవెన్యూ, నీటిపారుదల శాఖ అధికారుల వద్ద అధికంగా ఎల్.ఆర్.ఎస్. దరఖాస్తులు పెండింగ్ ఉన్నాయని, మార్చి 31 లోపు ఎల్.ఆర్.ఎస్. దరఖాస్తులను పరిష్కరించాలని అధికారులను ఆదేశించారు. ఎల్.ఆర్.ఎస్. దరఖాస్తులను 3 దశలలో స్క్రూటినీ చేయాల్సి ఉంటుందని అన్నారు. ప్రభుత్వ భూములు, కోర్టు కేసులు, నీటి వనరుల బఫర్ జోన్, ఎఫ్.టి.ఎల్. పరిధిలో లేకుండా క్లియర్ గా ఉన్న భూముల ఎల్.ఆర్.ఎస్. దరఖాస్తులను ఆమోదించాలని తెలిపారు. రెవెన్యూ శాఖ పరిధిలో ఎల్.ఆర్.ఎస్. దరఖాస్తుల స్క్రూటినీకి ప్రత్యేక బృందాలు ఏర్పాటు చేయాలని అన్నారు. రెవెన్యూ, నీటి పారుదల శాఖ అధికారులు వారి సిబ్బందికి ఎల్.ఆర్.ఎస్. దరఖాస్తుల స్క్రూటిని కోసం ప్రతిరోజు లక్ష్యాలు నిర్దేశించాలని అన్నారు. అవసరమైన సిబ్బందిని డిప్యూట్ చేసుకుని లక్ష్యం పూర్తి చేయాలని తెలిపారు. మన దగ్గర ఉన్న సమయంలో పెండింగ్ ఎల్.ఆర్.ఎస్. దరఖాస్తుల స్క్రూటిని ఎలా పూర్తి చేయాలో పక్కా ప్రణాళిక తయారు చేసుకోవాలని అన్నారు. టౌన్ ప్లానింగ్, రెవెన్యూ, నీటిపారుదల శాఖ అధికారులతో 14 బృందాలు ఏర్పాటు చేయాలని, ప్రతి బృందానికి రోజుకు లక్ష్యాలు నిర్దేశించుకుని పని చేయాలని అన్నారు. ఎల్.ఆర్.ఎస్. కు అవసరమైన మేర లాగిన్ లు రెవెన్యూ , నీటిపారుదల శాఖ వారీగా చేయాలని, అవసరమైన సిబ్బంది డిప్యూటేషన్ కోసం ప్రతిపాదనలు పంపాలని కలెక్టర్ తెలిపారు. నీటిపారుదల శాఖ పరిధిలో తనిఖీ చేసే సమయంలో ఎట్టి పరిస్థితుల్లో నీటి వనరుల బఫర్ జోన్, ఎఫ్.టి.ఎల్. లో ఉండవద్దని అన్నారు. పట్టణంలో నాలాల ఆక్రమణ కాకుండా ఎల్.ఆర్.ఎస్. దరఖాస్తులు పరిశీలించాలని, లేఅవుట్ క్రమబద్ధీకరణ సమయంలో నిబంధనలు తప్పనిసరిగా పాటించాలని, అప్రోచ్ రోడ్డు, ప్లాట్ల మధ్య రోడ్డు సరిగా ఉండే విధంగా చూడాలని అన్నారు. సమీక్ష లో లిఖమ్మం నగరపాలక సంస్థ కమీషనర్ అభిషేక్ అగస్త్య మాట్లాడుతూ,లి ఎల్.ఆర్.ఎస్. ప్రక్రియను ప్రభుత్వం సులభతరం చేసిందని, టౌన్ ప్లానింగ్, ఇరిగేషన్, రెవెన్యూ అధికారులు సమన్వయంతో దరఖాస్తులను ఫాస్ట్ ట్రాక్ చేయాలని అన్నారు. ఈ సమావేశంలో ఖమ్మం ఆర్డీవో నరసింహారావు, ఆర్.ఐలు, సంబంధిత అధికారులు, తదితరులు పాల్గొన్నారు.



# ఎమ్మెల్సీ ఎన్నికలకు ఏర్పాట్లు పూర్తి

- జిల్లా కలెక్టర్ జితేష్ వి. పాటిల్

**కొత్తగూడెం ఫిబ్రవరి 25 నవభూమి ప్రతినిధి:** ఈనెల 27న జరగనున్న ఉపాధ్యాయ ఎమ్మెల్సీ ఎన్నికల పోలింగ్ కు అన్ని ఏర్పాట్లు పూర్తి చేశామని జిల్లా కలెక్టర్ జితేష్ వి. పాటిల్ తెలిపారు. మంగళవారం ఎమ్మెల్సీ ఎన్నికల ఏర్పాట్లపై సంబంధిత అధికారులతో ఐడిఓసి కార్యాలయం సమావేశ మందిరం నుండి వీడియో కాన్ఫరెన్స్ ద్వారా సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో కలెక్టర్ మాట్లాడుతూ జిల్లాలో ఉపాధ్యాయ ఎమ్మెల్సీ ఎన్నికలకు గాను మొత్తం 2022 మంది ఓటర్లు కాగా అందులో పురుషులు 1068 మంది మహిళలు 954 మంది ఉన్నారని తెలిపారు.

ఓటు హక్కు కలిగిన ఉపాధ్యాయులు అందరూ 100% తమ ఓటు హక్కును వినియోగించుకోవాలని కలెక్టర్ సూచించారు. 23 మండలాలకు గాను పోలింగ్ కేంద్రాలను ఏర్పాటు చేసినట్టు ఆయన తెలిపారు. రేపు కొత్తగూడెం శ్రీ రామచంద్ర డిగ్రీ కళాశాల నందు ఎన్నికల డిస్ట్రిబ్యూషన్ సెంటర్ లో ఎమ్మెల్సీ ఎన్నికల పోలింగ్ కు సంబంధించి సామాగ్రిని తీసుకొని అధికారులు వారికి కేటాయించిన పోలింగ్ కేంద్రాలకు చేరుకోవాలని ఆదేశించారు.

పోలింగ్ కేంద్రాల వద్ద త్రాగునీరు పోలింగ్ కేంద్రాల్లో విద్యుత్ లైట్లు ఫ్యాన్లు ఖచ్చితంగా ఉండేలా చర్యలు తీసుకోవాలని తాసిల్దార్లను ఆదేశించారు. పోలింగ్ కేంద్రాలలోకి ఓటర్లను ఓటర్ రికగ్నైజేషన్ సెంటర్ ద్వారా నిశితంగా పరిశీలించిన తర్వాతనే లోపలికి అనుమతించాలని ఆదేశించారు.

ప్రతి పోలింగ్ కేంద్రం వద్ద ఒక ఏఎన్ఎం అత్యవసర వైద్య సహాయం అందించేందుకుగాను అందుబాటులో ఉండాలని అధికారులను ఆదేశించారు. పోలింగ్ అనంతరం అధికారులు పోలింగ్ సామాగ్రిని నిర్దేశిత పద్ధతి ప్రకారమే ప్యాకింగ్ చేసి నేరుగా నల్గొండ రిసెప్షన్ సెంటర్ కు చేరవేయాలి అన్నారు. నల్గొండ రిసెప్షన్ సెంటర్లో ఎవరికైతే డ్యూటీ వేసిన అధికారులు 27వ తారీకు ఉదయమే అక్కడికి చేరుకోవాలని ఆదేశించారు

# ఎండ ప్రభావంపై టాస్క్ ఫోర్స్ సమావేశం



**కొత్తగూడెం ఫిబ్రవరి 25 నవభూమి ప్రతినిధి:** జిల్లా కలెక్టర్ జితేష్ వి పాటిల్ అధ్యక్షతన తీవ్రమైన ఎండ వడదెబ్బపై జిల్లా టాస్క్‌ఫోర్స్ మీటింగ్ జిల్లా కలెక్టర్ కార్యాలయంలో జరిగినది. ఈ సమావేశంలో జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ వివిధ శాఖల వారి యొక్క ప్రణాళికలను తీవ్రమైన ఎండ వడదెబ్బలకు ప్రజలు గురికాకుండా తీసుకోవలసిన జాగ్రత్తలను సిద్ధం చేసుకోవాలని సూచించారు. ఎండాకాలంలో తీవ్ర ఉష్ణోగ్రతలు పెరిగే అవకాశం ఉన్నందున ఉదయం 11 గంటల నుంచి సాయంత్రం నాలుగు గంటల వరకు అత్యవసరం ఉంటేనే తప్ప బయటకు రాకూడదని ముఖ్యంగా 60 సంవత్సరాలు పైబడిన వృద్ధులు బయటకు వెళ్లకూడదని సూచించారు. ఉపాధి హామీ పనులు జరిగే ప్రదేశంలో గ్రీన్ షేడ్ నెట్స్ లేదా టెంట్స్ వేయించాలని త్రాగునీటి సౌకర్యం కల్పించాలని ఆదేశాలు ఇచ్చారు. ప్రతి ఆశ వర్కర్స్ వద్ద ఓఆర్ఎస్ ప్యాకెట్లను తగినంత ఉంచుకొని ప్రజలకు అందించాలని సూచించారు ఈ సమావేశంలో ఎండ తీవ్రతను ఎదుర్కొనుటకు తీసుకోవలసిన జాగ్రత్తలకు సంబంధించిన పోస్టర్స్ పాంప్లెట్స్ లను ఆవిష్కరించారు. వీటిని సోషల్ మీడియా ద్వారా విస్తృతంగా ప్రచారం చేయాలని ఆదేశించారు. ఈ కార్యక్రమంలో జిల్లా అదనపు కలెక్టర్ విద్యా చందన, జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ ఎల్ భాస్కర్, జిల్లా సంక్షేమ అధికారిణి లెనినా , జిల్లా ప్రోగ్రాం అధికారి డాక్టర్ వి మధువరన్ పాల్గొన్నారు

# సింగరేణి అధికార్లపై అట్రాసిటీ కేసు నమోదు చేసి అరెస్ట్ చేయండి

- జిల్లా ఎస్పీకి జాతీయ ఎస్ సి కమిషన్ ఆదేశం

**కొత్తగూడెం ఫిబ్రవరి 25 నవభూమి ప్రతినిధి:** కొత్తగూడెం కు చెందిన కోట శివశంకర్ జాతీయ ఎస్సీ కమీషన్ కు ఇచ్చిన ఫిర్యాదుపై వెంటనే ఎఫ్ ఐ ఆర్ నమోదుచేసి 30 రోజుల్లోపుగా తీసుకున్న చర్యలపై నివేదిక ఇవ్వాలని ఈ నెల 23వ తేదీన జాతీయ ఎస్సీ కమిషన్ డైరెక్టర్ డాక్టర్ సునీల్ కుమార్ బాబు ఆదేశాలిచ్చారు. తన బావ సింగరేణి ఉద్యోగి బొబ్బిలి నరసయ్య చావుకు సింగరేణి అప్పటి డైరెక్టర్ పా, సీఎంఓ, ఏసీఎమ్ ఓ (గోదావరిఖని ) కారణమని ఫిర్యాదు చేశారు. మూడు నెలల క్రితం మా మేన బావ చనిపోయాడని సింగరేణి చైర్మన్ అండ్ మేనేజింగ్ డైరెక్టర్ లివర్ మార్పిడి చేయమని లెటర్ పెట్టుకుంటే సింగరేణి చైర్మన్ అండ్ మేనేజింగ్ డైరెక్టర్ పెద్దమనుసు తో కింది అధికారులకు ఆదేశాలు జారీ చేసినప్పటికీ సింగరేణి డైరెక్టర్ పా సి ఎం ఓ ఏ సి ఎం ఓ పట్టించుకోకుండా లివర్ మార్పిడి చేయించకుండా రలివర్ మార్పిడి కోసం హైదరాబాదులో పెద్ద ఆసుపత్రులకు రిఫర్ చేయకుండా డ్యూటీ ఫిట్ ఇవ్వకుండా, ఇటు డ్యూటీ పోవడం లేదని అనారోగ్యం క్రింద మెడికల్ బోర్డు కి రిఫర్ చేయకుండా అన్ఫిట్ చేయకుండా,బొబ్బిలి నరసయ్య చావుకు కారణమైన అప్పటి డైరెక్టర్ పా, సీఎంవో, గోదావరిఖని ఏ సి ఎం ఓ పైన తెలంగాణ ఎస్సీ ఎస్సీ బీసీ మైనార్టీ విద్యార్థి యువజన సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కోట శివశంకర్ ఇచ్చిన ఫిర్యాదు పైన నేషనల్ ఎస్సీ ఎస్టీ కమిషన్ వారు ఎస్సీ ఎస్టి అట్రాసిటీ కేసు నమోదు చేయాలని ఆదేశించింది.

## సేవలాల్ మహారాజ్ జయంతి వేడుకల్లో మాజీ ఎమ్మెల్యే మెచ్చా



**ములకలపల్లి ఫిబ్రవరి 25 నవభూమి:** ములకలపల్లి మండలంలో పూసుగూడెం గ్రామం లో ఘనంగా జరుగుతున్న సంత్ సేవలాల్ మహారాజ్ 286 వ జయంతి వేడుకల్లో అశ్వారావుపేట నియోజకవర్గ బిఆర్ఎస్ పార్టీ ఇంచార్జీ మాజీ ఎమ్మెల్యే మెచ్చా నాగేశ్వరరావు పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఉత్సవ నిర్వాహకులు, కమిటీ సభ్యులు మాజీ ఎమ్మెల్యే మెచ్చా నాగేశ్వరరావు కు శాలువాతో సన్మానం చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో వారి వెంట ములకలపల్లి మాజీ జడ్పీటీసీ సున్నం నాగమణి, మండల బిఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు మెరంపూడి అప్పారావు, సుధాకర్, తదితరులు ఉన్నారు.

## కేసుల పరిష్కారం కోసం కృషి చేయండి

### జిల్లా న్యాయ సేవాధికార సంస్థ కార్యదర్శి జి. భానుమతి



**కొత్తగూడెం ఫిబ్రవరి 25 నవభూమి ప్రతినిధి:** కొత్తగూడెం జిల్లా కోర్టు లో మార్చి 8న జరిగే జాతీయ అదాలత్ లో ఎక్కువ కేసుల పరిష్కారం కోసం కృషి చేయాలని జిల్లా న్యాయ సేవాధికార సంస్థ కార్యదర్శి జి.భానుమతి మంగళవారం ఇన్సూరెన్స్ కంపెనీ ప్రతినిధులతో జరిగిన సమీక్ష సమావేశంలో తెలిపారు. ఇన్సూరెన్స్ కంపెనీ ప్రతినిధులు తమ కేసులను వీలైనంత త్వరగా పరిష్కరించుకోవాలని తెలిపారు. మోటార్ వాహన ప్రమాద బాధితుల కేసులలో కక్షిదారులకు న్యాయం జరగాలని సూచించారు. లోక్ అదాలత్ లో రాజీపడటం వలన కక్షిదారులకు సమయము, డబ్బు వృధా కాజాలదని తెలిపారు. ఇన్సూరెన్స్ కంపెనీ వారిగా పెండింగ్ లో ఉన్న కేసులను త్వరితగతిన పరిష్కరించుకోవాలని న్యాయమూర్తి సూచించారు. రాజీ పడదగిన క్రిమినల్, సివిల్, మనోవర్తి, మోటార్ వాహన ప్రమాద కేసులు మరియు బ్యాంకు కేసులను పరిష్కరించుకొనుట కొరకు కక్షిదారులు ఈ అవకాశాన్ని వినియోగించుకోవాలని అన్నారు. ఈ సమీక్షా సమావేశంలో కొత్తగూడెం మొదటి అదనపు సీనియర్ సివిల్ జడ్జి ఏ.నీరజ, మొదటి అదనపు జూనియర్ సివిల్ జడ్జి ఎ. సుచరిత, కొత్తగూడెం బార్ అసోసియేషన్ ప్రెసిడెంట్ లక్కినేని సత్యనారాయణ, డిప్యూటీ లీగల్ ఎయిడ్ కౌన్సిల్ పి.నిరంజన్ రావు, ఇన్సూరెన్స్ కంపెనీకు సంబంధించి సీనియర్ న్యాయవాదులు గాదె రామచంద్ర రెడ్డి, రావి విజయ్ కుమార్, ఏ. రాంప్రసాదరావు, వి.నాగిరెడ్డి, అంబటి రమేష్, రాజమల్లు, పాల్గొన్నారు.

## కాంగ్రెస్ ప్రభుత్వ హయాంలోనే గ్రామాలన్నీ అభివృద్ధి చెందుతున్నాయి

### మార్కెట్ కమిటీ చైర్మన్ వై మహేందర్ రెడ్డి

**మోమిన్ పేట ఫిబ్రవరి 25 (నవ భూమి):**–తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి శాసనసభ స్పీకర్ గడ్డం ప్రసాద్ కుమార్ ఆధ్వర్యంలో కాంగ్రెస్ ప్రభుత్వ హయాంలోనే మారుమూల గ్రామాలు అభివృద్ధి చెందుతున్నాయని మర్పల్లి మార్కెట్ కమిటీ చైర్మన్ వై మహేందర్ రెడ్డి పేర్కొన్నారు

# భవిష్యత్తు యువతరానిదే

- ఏఐవైఎఫ్ రాష్ట్ర నాయకులు సిద్ధినేని కర్ణ కుమార్
- ఏకగ్రీవంగా ఆరెకోడు గ్రామ నూతన కమిటీ 17 మందితో ఎన్నిక



**ఖమ్మం రూరల్, నవభూమి, ఫిబ్రవరి 25:** రేపటి దేశ భవిష్యత్తు యువతరానిదేనని ఏఐవైఎఫ్ రాష్ట్ర నాయకులు సిద్ధినేని కర్ణ కుమార్ అన్నారు. సోమవారం రాత్రి ఖమ్మం రూరల్ మండలంలోని ఆరెకోడు గ్రామంలో ఏఐవైఎఫ్ (అఖిలభారత యువజన సమాఖ్య) గ్రామ సమావేశాన్ని నిర్వహించారు. తొలుత అక్కడ ఏర్పాటు చేసిన యువజన సంఘం జెండాను పాలేరు నియోజకవర్గ కార్యదర్శి మామిండ్ల శ్రీనాథ్ రెడ్డి ఆవిష్కరించారు. ఈ సందర్భంగా సిద్దినేని యువతను ఉద్దేశించి మాట్లాడారు...మన దేశంలో ప్రభుత్వాలు తీసుకుంటున్న నిర్ణయాలతో యువత అనేక సవాళ్లతో సతమతమవుతుందన్నారు. ఇందులో ప్రధానంగా పెద్ద ఎత్తున నిరుద్యోగ సమస్యలు ఎదుర్కొంటున్నట్లు తెలిపారు. ఎర్ర జెండా అండగా ఏవైఎఫ్ యువత కోసం అనేక పోరాటాలు నిర్వహించి హక్కుల సాధనకు కృషి చేసినట్లు తెలిపారు. ప్రభుత్వాలు వ్యవహరిస్తున్న ప్రజా వ్యతిరేక విధానాలపై యువత గల మెత్తాల్సిందిగా పిలుపునిచ్చారు. అనంతరం 17 మందితో నూతన కమిటీని ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. అధ్యక్షులుగా అరుణ్, ఉపాధ్యక్షులుగా ఆరెంపుల రాము, ఉప్పుగండ్ల మనోజ్, కార్యదర్శిగా పేరెల్లి చారి, సహాయ కార్యదర్శిగా ఆరెంపుల హరీష్, కొలిచలం సందీప్ తో సహా 17 మంది నియామకమయ్యారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎంపీపీ ఆరెంపుల సైదులు, సిపిఐ గ్రామ కార్యదర్శి కొరివి వీరన్న, యువజన సంఘం నాయకులు మామిడాల కిరణ్ కుమార్, యువజన సంఘం సభ్యులు మహేష్, జగదీష్, సంతోష్, సాయి, ఉదయ్, సత్యం, రాహుల్, తరుణ్, శివ, మస్తాన్ పాల్గొన్నారు

## గుత్తాను పరామర్శించిన ఎంపీ రఘురాం రెడ్డి





**ఏనుకూరు, నవభూమి,ఫిబ్రవరి 25:** మండల పరిధిలోని జన్నారం గ్రామానికి చెందిన కాంగ్రెస్ సీనియర్ నాయకులు గుత్త వెంకటేశ్వరరావు తండ్రి ఇటీవల అనారోగ్యంతో మృతి చెందడంతో మంగళవారం అనంతరామయ్య చిత్రపటానికి ఖమ్మం ఎంపీ రామసహాయం రఘురామిరెడ్డి పూలమాలలు వేసి నివాళులర్పించారు. గుత్త వెంకటేశ్వరావును పరామర్శించి ధైర్యంగా ఉండాలని కోరారు. అదే గ్రామానికి చెందిన కాంగ్రెస్ సీనియర్ నాయకులు స్వర్ణ రామారావు ఆరోగ్య పరిస్థితి తెలుసుకున్నారు. మండలంలో సీనియర్ నాయకులుగా, మండల అధ్యక్షుడిగా పనిచేసిన రామారావును రాజకీయాల గురించి అడిగి తెలుసుకున్నారు. అనంతరం ఎంపీ రామిరెడ్డిని నాయకులు రామారావు శాలువాతో సత్కరించారు. ఈ కార్యక్రమంలో టి ఎస్ ఐ డి సి చైర్మన్ మువ్వ విజయబాబు, మార్క్ఫెడ్ రాష్ట్ర మాజీ చైర్మన్ బొర్రా రాజశేఖర్, రాష్ట్ర విత్తనాభివృద్ధి సంస్థ మాజీ చైర్మన్ కొండబాల కోటేశ్వరరావు,కాంగ్రెస్ మండల అధ్యక్షుడు స్వర్ణ నరేందర్, నాయకులు మేడ ధర్మరావు, స్వర్ణ ప్రహ్లాదరావు, లచ్చిరాం నాయక్, గిదిగిరి సత్యనారాయణ, ముక్తి వెంకటేశ్వర్లు, నల్లమల శివకుమార్, పులబాల నరసింహారావు, జాగర్లమూడి సురేష్,బానోత్ రామారావు, గుగులోత్ శోభన్ నాయక్, ఏంద్రాతి శ్రీనివాసరావు, రేగళ్ల నాగయ్య తదితరులు పాల్గొన్నారు.

## నర్సిరెడ్డితోనే ఉపాధ్యాయ సమస్యల పరిష్కారం

- టీఎస్ యుటిఎఫ్ జిల్లా కార్యదర్శి డిఎస్ నాగేశ్వరరావు



**ఏన్కూరు ఫిబ్రవరి 25:** ఉపాధ్యాయ ఎమ్మెల్సీ ఎన్నికల్లో నర్సిరెడ్డి గెలిస్తేనే ఉపాధ్యాయ సమస్యలు పరిష్కారం అవుతాయని టీఎస్ యుటిఎఫ్ జిల్లా కార్యదర్శి డి ఎస్ నాగేశ్వరరావు అన్నారు. ఈనెల 27న జరగనున్న ఎమ్మెల్సీ ఎన్నికలలో వరంగల్,నల్గొండ,ఖమ్మం ఉపాధ్యాయ నియోజకవర్గంలో ఉపాధ్యాయ,అధ్యాపక సంఘాల ఉమ్మడి అభ్యర్థి అలుగుబెల్లి నర్సిరెడ్డికి అత్యధిక మొదటి ప్రాధాన్యత ఓట్లతో గెలిపించాలని కోరారు.నర్సిరెడ్డి గెలిస్తేనే ఓటర్లు గెలిచినట్లని, ఇంకెవరు గెలిచినా వారు వెంటనే అధికార పార్టీ చేరిపోయే అవకాశవాదులేనని, అప్పుడు ఓటర్ ఓడిపోతారని అన్నారు. నర్సిరెడ్డి మాత్రమే గత ఆరేళ్ళుగా నిజమైన ఉపాధ్యాయ ప్రతినిధిగా వ్యవహరిస్తున్నారని అన్నారు. నిత్యం నియోజకవర్గంలో పర్యటిస్తూ విద్యారంగం, ఉపాధ్యాయుల సమస్యల పరిష్కారానికి కృషి చేశారా ని,నర్సిరెడ్డి చొరవతోనే టెట్ నివాదం పరిష్కారమైందని, వేలాది మంది ఉపాధ్యాయులకు బదిలీలు, పదోన్నతలు వచ్చాయని అన్నారు. తనకు మంజూరైన నియోజకవర్గ అభివృద్ధి నిధులను 100 శాతం పాఠశాలలు,కళాశాలల అభివృద్ధికి కేటాయించారని, ముఖ్యమంత్రి సహాయనిధి నుండి పేదలకు వైద్య సహాయం కోసం నాలుగున్నర కోట్లు మంజూరీ చేయించారని తెలిపారు.మంగళవారం ఏన్కూర్ మండలంలో పలు పాఠశాలలను డియస్.నాగేశ్వర రావు సందర్శించి ఉపాధ్యాయుల సమస్యలపై మాట్లాడారు. అనంతరం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల తిమ్మరావుపేట పాఠశాలలో బి.రాంచంద్ అధ్యక్షతన ఏర్పాటు చేసిన సమావేశంలో వారు మాడ్లాడుతూ నెల మొదటి తేదీన వేతనాలు ఇస్తామన్న హామీ మోడల్ స్కూల్స్, గురకులాలు,కెజిబివిల్లో అమలు జరగడం లేదన్నారు.రెండేళ్లుగా ఉపాధ్యాయుల సప్లమెంటరీ బిల్లులు, సెలవు జీతాలు, మెడికల్ రీయింబర్స్మెంట్,జిపిఎఫ్, జిఎల్ఐ తదితర బకాయిలు ట్రెజరీలో ఆమోదం పొందినప్పటికీ ఇ-కుబేర్ లో పెండింగ్ లో ఉన్నాయని, రిటైరైన ఉద్యోగుల గ్రాట్యుటీ, కమ్యుటేషన్ తదితర రిటైర్మెంట్ బెనిఫిట్స్ సంవత్సర కాలంగా విడుదల కాకపోవడంలో తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. సర్వీసు నిబంధనలు రూపొందించి డిఈఓ,డిప్యూటీ, ఇఒ,డైట్ బిఈడి కళాశాల అధ్యాపకుల పదోన్నతులు చేపట్టాలని,గురుకులాల పనివేళలలను విద్యార్థులకు, ఉపాధ్యాయులకు అనుకూలంగా శాస్త్రీయంగా నిర్ణయిలించాలని,కెజిబివి ఉద్యోగులకు పేస్కేలు ఇవ్వాలని,010 పద్దు కింద వేతనాలు చెల్లించాలని డిమాండ్ చేశారు.ఈ కార్యక్రమంలో మండల ప్రధాన కార్యదర్శి మూడ్ పుల్లయ్య యూటీఎఫ్ నాయకులు నర్సింహారావు, గోపాల్, రవికుమార్, వై.నాగేశ్వరావు, సింగ్యా తదితరులు పాల్గొన్నారు

## జోడెన్ ఘాట్‌లో తుడుందెబ్బ రాష్ట్ర మహాసభలు



**గుండాల ఫిబ్రవరి 25 నవభూమి:** ఆదివాసీ హక్కుల పోరాట సమితి తుడుందెబ్బ రాష్ట్ర మహాసభలను ఏప్రిల్ 7,8,9 తేదీలలో గోండ్ వీరుడు ఆదివాసీల ఆశాజ్యోతి అడవిబిడ్డల విముక్తి కోసం ఆదివాసీలకు జల్! జంగల్!!జమీన్!!!ల పై సర్వ అధికారం కావాలని పోరాడి అశువులు బాసిన అమరుడు కొమురం భీమ్ యుద్ధ భూమి అయిన ఆశిఫా బాద్ జిల్లా కెరమేరి మండలం, జోడెన్ ఘాట్ లో రాష్ట్ర మహా సభలను మూడు రోజుల పాటు నిర్వహించడం జరుగుతుందని రాష్ట్ర నాయకులు వాగుబోయిన రవి అన్నారు. ఈ రాష్ట్ర మహాసభకు రాష్ట్ర వ్యాప్తంగా ఉండబడిన జిల్లా క్యాడర్ తో పాటు రాష్ట్ర నాయకత్వం 500 మంది హాజరౌతున్నారని, ఈ మహాసభ లలో ఆదివాసీల అస్తిత్వం, రాజ్యాంగంలోని ఆదివాసీల హక్కులు, చట్టాలు, విధ్వంసం అవుతున్న ఆదివాసీల జీవన విధానం, భూముల పరాయికర్ణ, బూర్జవ రాజకీయ పార్టీలు, ప్రభుత్వాలు ఆదివాసీల పట్ల అనుసరిస్తున్న ద్వందా విధానాల పై పోరాట కార్యాచరణ అనే అంశాల పైన మహాసభలలో కార్యాచరణ ఉంటుందని, ఈ మహాసభలకు ఎం ఆర్ పి ఎస్ వ్యవస్థాపకులు మంద కృష్ణ మాదిగ, ఎమ్మెల్సీ ప్రొపెసర్ కోదండరాం, ప్రొపెసర్ కాశీమ్, అడ్వకేట్ త్రినాధరావు లు పాల్గొని ప్రసంగం చేస్తారని, ఈ రాష్ట్ర మహాసభలలో ఆదివాసీ తెగల వారి సాంస్కృతిక కళారుపాలు ఉంటాయని రాష్ట్ర కో కన్వీనర్ ఆగబోయిన రవి వివరించారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర కో కన్వీనర్ సిద్దబోయిన సంజీవ్, జిల్లా అధ్యక్షులు కుంజ నర్సింగరావు, జిల్లా ఉపాధ్యక్షులు అలెం జంపయ్య, సిద్దబోయిన లక్ష్మీ నారాయణ,సచిడం రమేష్, అలెం సతీష్, పెనుక సారయ్య, చింత రాజు తదితరులు పాల్గొన్నారు.

## రాఘవపురం పాఠశాలలో సైన్స్ ముగ్గులు



**ఏనుకూరు,నవభూమి,ఫిబ్రవరి 25 :** ఈనెల 28 జరిగే సైన్స్ డే సందర్భంగా జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల బురద రాఘవాపురంలో మంగళవారం విద్యార్థులచే సైన్స్‌కి సంబంధించిన బొమ్మలను ముగ్గుతో వేయించారు. ఉన్నత పాఠశాల విద్యార్థులు కార్యక్రమంలో ఉత్సాహంగా పాల్గొని సైన్స్‌కు సంబంధించిన వివిధ రకాలైన ముగ్గులు వేసి ఉపాధ్యాయులను అభిరుపరిచారు. ఉపాధ్యాయులు సైన్స్ డే ప్రాధాన్యతను వివరించి మంచి ప్రతిభ కనబరిచిన విద్యార్థులకు బహుమతులు అందజేశారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు హెచ్ శ్రీనివాస్ గారు, ఇన్చార్జి ప్రధానోపాధ్యాయులు సాగి సుజాత ఉపాధ్యాయుని ఉపాధ్యాయులు పాల్గొన్నారు

## విద్యుత్ తీగల సమస్యను పరిష్కరించిన యూత్ కాంగ్రెస్ వికారాబాద్ జిల్లా ప్రధాన కార్యదర్శి నాగవర్ధన్

**పరిగి, ఫిబ్రవరి 25 ( నవభూమి ) :**పరిగి మండలం రాపోలు గ్రామంలో ప్రభుత్వ ఉన్నత పాఠశాల స్కూల్ పై నుంచి మెయిన్ లైన్ 3 పీస్ కరెంటు తీగలు ఉండడం వలన వర్షాకాలంలో విద్యార్థులకు ప్రమాదవశాత్తు ఇబ్బంది అవుతుండడంతో పరిగి ఎమ్మెల్యే రామ్మోహన్ రెడ్డి దృష్టికి యూత్ కాంగ్రెస్

# సివిల్స్ లక్ష్యంగా చేసుకుని విద్యార్థులు చదవాలి

- ఇల్లెందు డిఎస్పీ చంద్రభాను
- సాహితి కళాశాలలో ఘనంగా ఫేర్ వెల్ డే వేడుకలు










**ఇల్లెందు ఫిబ్రవరి 25 నవభూమి ప్రతినిధి:** సాహితి జూనియర్ కళాశాలలో మంగళవారం ఫేర్ వెల్ డే వేడుకలు, విద్యార్థుల సాంస్కృతిక కార్యక్రమాలతో అంబరాన్ని అంటాయి. ముఖ్య అతిథిగా విచ్చేసిన ఇల్లందు డిఎస్పీ ఎన్ చంద్రభాను మాట్లాడుతూ విద్యార్థులు క్రమశిక్షణతో ఉండాలని తెలిపారు. ప్రతి విద్యార్థి తల్లిదండ్రులు తమ పిల్లల పట్ల ఎన్నో ఆశలు పెట్టుకుంటారు కనుక విద్యార్థులు వారి తల్లిదండ్రులను దృష్టిలో ఉంచుకొని ముందుకు అడుగు వేయాలని ఎమోషనల్ అయ్యారు. సివిల్స్ వైపు దృష్టి పెట్టమని సూచించారు మరో ముఖ్య అతిథి ఇల్లందు మున్సిపల్ కమిషనర్ శ్రీకాంత్ మాట్లాడుతూ సమయం అందరికీ ఒకేలా ఉంటుంది, విద్యార్థులు ముఖ్యంగా ఉన్నత శిఖరాలను చేరాలని, వారు సమయం వృధా చేయకుండా చదువుపై దృష్టి పెట్టాలని సూచించారు. ఇల్లందు ప్రభుత్వ జూనియర్ కళాశాల ప్రిన్సిపల్ రామలింగేశ్వరరావు మాట్లాడుతూ విద్యార్థులు మంచిగా చదివి, పరీక్ష సెంటర్ కు ముందుగానే చేరుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో కళాశాల డైరెక్టర్లు ఎంసీ నాగిరెడ్డి, డాక్టర్ కె ఎస్ వి సుధాకర్, ఎం శ్రీనివాస్ మాట్లాడుతూ విద్యార్థులు విలువైన సమయాన్ని వృధా చేయకుండా చదువుపై దృష్టి పెట్టాలని సూచించారు. ఈ కార్యక్రమంలో కళాశాల ప్రిన్సిపాల్ గుజ్జర్లపూడి రాంబాబు, అధ్యాపక, అధ్యాపకేతర బృందం పాల్గొన్నారు.

# ప్రశాంత వాతావరణంలో రంజాన్ మాసం నిర్వహణకు ఏర్పాట్లు

- జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్
- ప్రతి మసీదు వద్ద పారిశుధ్య నిర్వహణకు ప్రత్యేక కార్యాచరణ
- తాగునీటి సరఫరా, విద్యుత్ సంబంధిత మరమ్మతులు ఏదైనా ఉంటే వెంటనే పూర్తి చేయాలి
- రంజాన్ మాసం ఉపవాస దీక్షలు శాంతియుత వాతావరణంలో జరుపుకోవాలి
- రంజాన్ మాసం ప్రశాంతంగా నిర్వహణకు, చేపట్టాల్సిన ఏర్పాట్లపై ముస్లిం మత పెద్దలు, సంబంధిత అధికారులతో సమావేశమైన జిల్లా కలెక్టర్,పోలీస్ కమిషనర్‌లు





**ఖమ్మంనగరం, నవభూమి, ఫిబ్రవరి 25:** ప్రశాంత వాతావరణంలో పవిత్ర రంజాన్ మాసం నిర్వహించుటకు అన్ని ఏర్పాట్లు చేయాలని జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్ సంబంధిత అధికారులను ఆదేశించారు. మంగళవారం జిల్లా కలెక్టర్, ఖమ్మం నగరపాలక సంస్థ కార్యాలయంలో రంజాన్ మాసం ప్రశాంత వాతావరణం లో నిర్వహణకు, చేపట్టాల్సిన ఏర్పాట్లపై పోలీస్ కమీషనర్ సునీల్ దత్, నగరపాలక సంస్థ కమీషనర్ అభిషేక్ అగస్త్య, అదనపు కలెక్టర్ పి. శ్రీనివాస్ రెడ్డి లతో కలిసి ముస్లిం మత పెద్దలు, సంబంధిత అధికారులతో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్ మాట్లాడుతూ పవిత్ర రంజాన్ మాసం సందర్భంగా జిల్లా వ్యాప్తంగా, ఖమ్మం మున్సిపల్ కార్పొరేషన్, జిల్లాలోని ఇతర మున్సిపాలిటీలలో సైతం అవసరమైన ఏర్పాట్లు చేయాలని అధికారులకు సూచనలు జారీ చేస్తూ, రంజాన్ మాసం ప్రశాంతంగా, శాంతియుత వాతావరణంలో జరుపుకోవాలని ముస్లిం ప్రతినిధులకు సూచించారు. ప్రతి మసీదు దగ్గర పారిశుధ్య నిర్వహణ కోసం ప్రత్యేక ఏర్పాట్లు చేస్తున్నామని, ఏదైనా మసీదు దగ్గర త్రాగునీటి సరఫరా, విద్యుత్ సరఫరాకు సంబంధించి ఏదైనా పనులు ఉంటే వెంటనే తెలియజేయాలని, త్రాగునీటి సరఫరాలో ఇబ్బందులు రావద్దని, రంజాన్ మాసం సందర్భంగా సమయానుకూలంగా నీటి సరఫరా చేయాలని సూచించారు. గ్రామ పంచాయతీలలో ఉన్న మసీదుల జాబితా తయారు చేసి రెగ్యులర్ గా అక్కడ పారిశుధ్య పనులు జరిగేలా పంచాయతీ అధికారి చర్యలు తీసుకోవాలని, సాయంత్రం ఓఆర్ఎస్ ప్యాకెట్లు అందుబాటులో ఉండేలా చర్యలు తీసుకోవాలని సూచించారు. మసీదు చుట్టు ప్రక్కల ఉన్న వీధిలైట్లు, హైమాస్ లైట్లు వెలగాలని, రంజాన్ పర్వదినం నాడు ఈద్గా వద్ద చెత్త తొలగించే విధంగా ఏర్పాట్లు చేయాలని మున్సిపాలిటీలు, గ్రామ పంచాయతీ అధికారులను ఆదేశించారు. వీధి కుక్కల నియంత్రణకు చర్యలు చేపట్టాలని మునిసిపల్ అధికారులను ఆదేశించారు. సమావేశంలో పోలీస్ కమీషనర్ సునీల్ దత్ మాట్లాడుతూ రంజాన్ మాసం నేపథ్యంలో పటిష్ట బందోబస్తు చేయడంతో పాటు, ఎక్కడా కూడా ట్రాఫిక్ సమస్య ఉత్పన్నం కాకుండా చర్యలు తీసుకుంటున్నట్లు, రాత్రిపూట పెట్రోలింగ్ ముమ్మరం చేయనున్నట్లు తెలిపారు. ఏమైనా ఇబ్బందులు ఉంటే పోలీస్ శాఖ దృష్టికి తీసుకొని రావాలని, ప్రతి మసీదు పరిసరాలలో సిసి కెమెరాలు ఏర్పాటు చేసుకోవాలని ముస్లిం మత పెద్దలకు సూచించారు. ఈ సమావేశంలో జిల్లా మైనారిటీ సంక్షేమ అధికారి డా. బి. పురంధర్, జిల్లా పంచాయతీ అధికారిణి ఆశాలత, ఆర్డీఓలు నరసింహారావు, ఎల్. రాజేందర్, నగరపాలక సంస్థ అసిస్టెంట్ కమీషనర్ షఫీ ఉల్లా, ముస్లిం మత పెద్దలు, సంబంధిత అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

## సమస్యల పరిష్కారం కోసం సర్వోత్తమ రెడ్డిని గెలిపించండి



**జూలూరుపాడు, ఫిబ్రవరి 25 (నవభూమి ప్రతినిధి):**-ఈనెల 27న జరగబోయే నల్గొండ ఖమ్మం వరంగల్ ఉపాధ్యాయ ఎమ్మెల్సీ అభ్యర్థి పులి సర్వోత్తం రెడ్డికి మొదటి ప్రాధాన్యత ఓటు వేసి అత్యధిక ఓట్లతో గెలిపించాలని బిజెపి జాతీయ నాయకులు గోలి మధుసూదన్ రెడ్డి ఉపాధ్యాయులకు విజ్ఞప్తి చేశారు.మంగళ వారం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో ఓటర్ల ను కలుసుకొని ప్రచారం నిర్వహించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఉపాధ్యాయుల సంక్షేమానికి సర్వోత్తం రెడ్డి కృషి చేస్తారని, తెలంగాణ లో గత ప్రభుత్వం తీసుకొచ్చిన 317 జీవో వలన కలుగుతున్న ఇబ్బందులను తొలగిస్తామని,ఉపాధ్యాయులుకు రావలసిన పెండింగ్ డి ఎ కోసం కృషి చేస్తామన్నారు. ఉపాధ్యాయ సమస్యల పరిష్కారానికి కృషి చేసే నాయకుడు సర్వోత్తం రెడ్డికి మద్దతు ఇవ్వాలని కోరారు.ఈ కార్యక్రమంలో బిజెపి కిసాన్ మోర్చా రాష్ట్ర కార్యదర్శి చిలుకూరి రమేష్, బిజెపి కిసాన్ మోర్చా జిల్లా ఉపాధ్యక్షుడు మాదినేని సతీష్, బిజెపి మండల అధ్యక్షుడు సిరిపురపు ప్రసాద్,భూక్య రమేష్,పూరేటి శ్రీను, వెంకటేశ్వర్లు,సిరిపురపు గోపాల్ రావు,పుల్లారావు, నర్వనేని కృష్ణ,వందనపు సుబ్బు తదితరులు పాల్గొన్నారు.

## చలో ఢిల్లీ కార్యక్రమాన్ని జయప్రదం చేయండి: మాస్ లైన్




**జూలురుపాడు, ఫిబ్రవరి 25 (నవభూమి ప్రతినిధి):**-బిజెపి మతోన్మాద కార్పొరేట్ విధానాలను వ్యతిరేకిద్దాం ప్రజాస్వామ్యం,లౌకికవాదం కోసం పోరాడుదాం అని సిపిఐ ఎంఎల్ మాస్ లైన్ జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు జాటోత్ కృష్ణ పిలుపునిచ్చారు.కేంద్ర కమిటీ ఆధ్వర్యంలో ఫిబ్రవరి 28వ తేదీన ఢిల్లీలో జరుగుతున్న జాతీయస్థాయి కార్య క్రమానికి సంబందించిన కర పత్రాలు మంగళ వారం మండల కేంద్రంలో ఆవిష్కరించారు.అనంతరం జాటోత్ కృష్ణ మాట్లాడుతూ నయా ఉదారవాదానికి వ్యతిరేకంగా దృఢమైన రాజీలేని పోరాటం చేయాలని తద్వారా ఆర్ఎస్ఎస్,బిజెపి హిందుత్వ శక్తులను అణచి వేయాలని విజ్ఞప్తి చేశారు.ఈ దృక్కోణంతో ఫిబ్రవరి 28న ఢిల్లీలో జరుగుతున్న జాతీయ సదస్సు జరుపుతున్నామని పార్టీ శ్రేణులు అధిక సంఖ్యలో పాల్గొని జయ ప్రదం చేయాలని కోరారు.ఈ కార్యక్రమంలో పార్టీ జిల్లా నాయకులు ఏదులాపురం గోపాలరావు,బానోతు ధర్మ,మండల నాయకులు రాయల సిద్దు,పారుపల్లి బాబురావు, ఇర్పా రాజు,ధన్వంతరావ్,నరేష్ తదితరులు పాల్గొన్నారు.

## దమ్మపేటలో చికెన్ ప్రియుల సందడి

**దమ్మపేట ఫిబ్రవరి 25 నవభూమి:** దమ్మపేట లో మంగళవారం చికెన్ ప్రియులు సందడి చేశారు. వెంకోబు చికెన్ కంపెనీ వాళ్లు మంగళవారం ఉచితంగా చికెన్ లెగ్ పీస్ లు, ఉడకబెట్టిన గుడ్లు ఉచితంగా పంపిణి చేశారు. 100 డిగ్రీలో వేడిలో చికెన్, గుడ్లు వండితే ఏ ప్రమాదం లేదని కంపెనీ చెబుతోంది. ఆవేడిలో ఏ వైరస్ ప్రభావం ఉండదు అనిచెప్పారు. దమ్మపేట లోని బిస్మిల్లా చికెన్ సెంటర్ వద్ద వెంకోబ్ కంపెనీ ఉచిత చికెన్ మేళా నిర్వహించారు.




## వ్యర్థాలను సమర్థవంతంగా నిర్వహిస్తేనే మంచి ఆరోగ్యం, పర్యావరణం

■ జిల్లా కలెక్టర్ జితేష్ వి. పాటిల్







**పాల్వంచ ఫిబ్రవరి 25 నవభూమి ప్రతినిధి:** వ్యర్థాలను సమర్థవంతంగా నిర్వహించడం ద్వారానే మంచి పర్యావరణం, ఆరోగ్యం, ఆర్థిక ప్రయోజనాలు కలుగుతాయని జిల్లా కలెక్టర్ జితేష్ వి. పాటిల్ అన్నారు. నవభారత్ లోని తెలంగాణ సోషల్ వెల్ఫేర్ బాలికల పాఠశాల ను జిల్లా కలెక్టర్ మంగళవారం సందర్శించారు. సందర్శనలో భాగంగా కలెక్టర్ విద్యార్థులతో కలిసి పాఠశాల అసెంబ్లీలో పాల్గొని విద్యార్థులతో పాటుగా ప్రతిజ్ఞ చేశారు. అనంతరం కలెక్టర్ మాట్లాడుతూ పాఠశాలలో అసంబ్లీ చేసే విధానాన్ని కొనియాడారు. వేస్ట్ మేనేజ్మెంట్ అనేది పర్యావరణం, ఆరోగ్యానికి ఎంతో ముఖ్యమన్నారు. వ్యర్థాలను సరైన పద్ధతిలో నిర్వహించకపోతే ఆరోగ్యం, పర్యావరణం పై ప్రతికూల ప్రభావం పడుతుందని ఆయన విద్యార్థులకు తెలిపారు. వ్యర్థాలను సేకరించడం, శుద్ధి చేయడం, పారవేయడం వంటి క్రమబద్ధమైన ప్రక్రియను వేస్ట్ మేనేజ్మెంట్ అంటారని తెలిపారు. ఈ వేస్ట్ మేనేజ్మెంట్ ద్వారా పర్యావరణ అనుకూల ఉత్పత్తులు, ప్రక్రియలను సృష్టించడమే కాకుండా కొత్త ఆదాయ మార్గాలు కూడా పెంపొందించవచ్చు నని తెలిపారు. వంటశాల లోని వ్యర్థాలనుండి కంపోస్ట్ పిట్ ద్వారా సేంద్రీయ ఎరువులను తయారు చేయవచ్చుని విద్యార్థులకు తెలిపారు. విద్యార్థులు అందరూ పాఠశాలలో వ్యర్థాలను సరైన పద్ధతుల్లో నిర్వహించి, పాఠశాలలో ఆహ్లాదకరమైన వాతావరణాన్ని కల్పించేలా విద్యార్థులకు ఉపాధ్యాయులు అవగాహన కల్పించాలన్నారు. కంపోస్ట్ పిట్ లను ఉపయోగించడం వలన పర్యావరణానికి, మొక్కల పెరుగుదలకు, నేల సారవంతానికి ఎన్నో ప్రయోజనాలు చేకూరుతాయి అన్నారు. అదే విధంగా మట్టి ద్వారా ఇటుకల తయారీ ప్రాధాన్యత తయారీ గురించి విద్యార్థులకు కలెక్టర్ వివరించారు. పాఠశాల ఆవరణలో ఔషధ మొక్కలు, కూరగాయ మొక్కలను నాటాలని సూచించారు. ఈ కార్యక్రమంలో భాగంగా మంగళవారం జన్మదినం జరుపుకుంటున్న పిల్లలకు పుస్తకాలు, పెన్నులను బహుకరించారు. రాష్ట్ర స్థాయి, జిల్లా స్థాయి కరాటే ఛాంపియన్షిప్ లో మొదటి స్థానంలో నిలిచిన విద్యార్థులను కలెక్టర్ ఈ సందర్భంగా అభినందించారు. పాఠశాల అభివృద్ధికి చేపట్టవలసిన పనులకు సంబంధించి నివేదికలు అందించాలని అధికారులను ఆదేశించారు. ఈ సందర్శనలో కలెక్టర్ వెంట పాల్వంచ మున్సిపల్ కమిషనర్ సుజాత, పాఠశాల ప్రిన్సిపల్ మైధిలి, పాఠశాల కళాశాల సిబ్బంది తదితరులు పాల్గొన్నారు

## రాష్ట్ర గవర్నర్‌ను కలిసిన మల్లెమడుగు జిల్లా ప్రజాపరిషత్ ఉన్నత పాఠశాల విద్యార్థులు

■ పీఎం శ్రీ ఎక్స్ క్లూజివ్ విజిట్‌లో భాగంగా రాజ్ భవన్ సందర్శన


■ కిచెన్ గార్డెన్ విధానాన్ని అభినందించిన రాష్ట్ర గవర్నర్

**ఖమ్మం నవభూమి బ్యూరో, ఫిబ్రవరి 25:** మల్లెమడుగు జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలకు చెందిన 6వ తరగతి విద్యార్థులు మంగళవారం రాష్ట్ర గవర్నర్ జిష్ణు దేవ్ వర్మను కలిశారు. పీఎం శ్రీ పథకం క్రింద ఎక్స్ ప్లోజివ్ విజిట్ లో భాగంగా జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్, స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ డా. పి. శ్రీజ ల ప్రోద్బలంతో రాజ్ భవన్ ను విద్యార్థులు సందర్శించారు. ఖమ్మం జిల్లాలో ప్రభుత్వ పాఠశాలలో అమలు అవుతున్న కిచెన్ గార్డెన్స్ విధానం గురించి గవర్నర్ తెలుసుకున్నారు. పాఠశాలలో పండించే కూరగాయలతో మధ్యాహ్న భోజనం అందించడాన్ని గవర్నర్ అభినందించారు. మల్లెమడుగు జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల విద్యార్థులు రాజభవన్ పర్యటనకు గాను జిల్లా కలెక్టర్, అదనపు కలెక్టర్ ఏర్పాట్లను చేశారు. విద్యార్థులు గవర్నర్ కు మహా శివరాత్రి శుభాకాంక్షలు తెలియజేసి విద్యార్థులు గీసిన గవర్నర్ చిత్రపటాన్ని బహుమతిగా అందజేశారు. రాజ్ భవన్ ను విద్యార్థులకు పూర్తిస్థాయిలో చూపించేలా గవర్నర్ అధికారులకు ఆదేశాలు జారీ చేశారు. గవర్నర్ ఆదేశాల మేరకు పిల్లలకు అధికారులు రాజ్ భవన్ ను పూర్తిగా చూపించారు. గవర్నర్ ను కలిసిన విద్యార్థులు రాజ్ భవన్ లో చాలా సంతోషంగా గడిపారు. అనంతరం రాష్ట్ర గవర్నర్ ను విద్యార్థిని విద్యార్థులు, జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల సిబ్బంది, ఉపాధ్యాయులు, జిల్లా యంత్రాంగం ఘనంగా సత్కరించింది. ఈ పర్యటనలో జిల్లా విద్యాశాఖ అకాడమిక్ అధికారి రామకృష్ణ, జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ప్రధాన ఉపాధ్యాయులు కృష్ణ వేణి, ఉపాధ్యాయులు, విద్యార్థిని విద్యార్థులు, తదితరులు పాల్గొన్నారు.











# నైపుణ్య కమిటీ సమావేశం





**కొత్తగూడెం ఫిబ్రవరి 25 నవభూమి ప్రతినిధి:** జిల్లా నైపుణ్య కమిటీ సమావేశం చైర్మన్,జిల్లా కలెక్టర్ కన్వీనర్ జిల్లా ఉపాధి అధికారి ఇతర అధికారుల సమక్షంలో జరిగింది. కలెక్టర్ మాట్లాడుతూ అన్ని డిపార్టుమెంట్స్ కూడా వారి వారి విభాగాల్లోని స్కీముల వివరాలు ఒక దగ్గర సేకరించి పాంప్లెట్స్ రూపం లో ప్రజలందరికీ అందుబాటు లో ఉంచాలని అదే విధంగా జిల్లాలో వ్యవసాయ రంగం పారిశ్రామిక రంగం అభివృద్ధి లో ఉంది కాబట్టి ఆయా రంగాలలో నైపుణ్య శిక్షణ ఇచ్చే విధంగా కృషి చేయాలని సూచించారు. అదే విధంగా పశు సంవర్ధక శాఖ కు సంబంధించి అనేక డైరీ బై ప్రొడక్ట్స్ పెంపొందిచ్చే విధంగా కృషి చేయాలని సూచించారు. ఐ టి డి ఏ పరిధిలోని ట్రైనింగ్ సెంటర్ లలో కూడా నైపుణ్య శిక్షణ కార్యక్రమాలు నిర్వహించాలని సూచించారు. వచ్చే సమావేశం నాటికి అన్ని శాఖ అధికారులు పూర్తి స్థాయి నివేదికలతో రావాలని సూచించారు.

# ములకలపల్లి మండలంలో పర్యటించిన ఎమ్మెల్యే జారే



**ములకలపల్లి ఫిబ్రవరి 25 నవభూమి:** ములకలపల్లి మండలం పూసుగూడెం గ్రామంలో లంబాడా ఆరాధ్యదైవం సంత్ శ్రీ సేవాలాల్ మహారాజ్ 286 వ జయంతి సందర్భంగా లంబాడా కుల పెద్దల ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న వేడుకలలో పాల్గొని ప్రత్యేకమైన పూజాకార్యక్రమాలు నిర్వహించడం జరిగింది. అనంతరం ములకలపల్లి మండల కేంద్రంలో రాయల్ ఫంక్షన్ హాల్ లో హాలావత్ శ్రీనివాస్ దుర్గమ్మ దంపతుల మానవరాళ్లు శృతి,కీర్తన ల నూతన వస్త్రాలంకరణ వేడుకలో పాల్గొని చిన్నారులను ఆశీర్వదించిన అశ్వారావుపేట నియోజకవర్గ ఎమ్మెల్యే జారే ఆదినారాయణ. ఈ కార్యక్రమంలో అధికార పార్టీ నాయకులు తదితరులు పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు తాండ్ర ప్రభాకర్ మండల కాంగ్రెస్ పార్టీ నాయకులు తదితరులు పాల్గొన్నా

# బీజేపీ ఎమ్మెల్సీ అభ్యర్థిని గెలిపించాలి

## దుర్గం అశోక్

**మంచిర్యాల జిల్లా భీమారం ప్రతినిధి ఫిబ్రవరి 25 (నవభూమి):**–భీమారం మండల కేంద్రంలో బీజేపీ పార్టీ మండల అధ్యక్షులు బోర్లకుంట శెంకర్ అధ్యక్షతన ఎమ్మెల్సీ ఎన్నికల ప్రచారం నిర్వహించి బీజేపి అభ్యర్థులకు మొదటి ప్రాధాన్యత ఓటు వేసి గెలిపించాలని ప్రచారం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథిగా జిల్లా ప్రధాన కార్యదర్శి చెన్నూర్ అసెంబ్లీ అభ్యర్థి దుర్గం అశోక్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా దుర్గం అశోక్ మాట్లాడుతూ బీజేపీ బలపర్చిన ఎం ఎల్ సి అభ్యర్థి ని మొదటి ప్రాధాన్యత ఓటు వేసి గెలిపించాలని అన్నారు. ఈ కార్యక్రమం లో జిల్లా కౌన్సిల్ మెంబర్ మాడెం శ్రీనివాస్, మండల కన్వీనర్ ఆవిడపు సురేష్ తదితరులు పాల్గొన్నారు

# మొదటి అడుగు పదో తరగతి మార్కులతోనే

- భద్రాచలం ఐటీడీఏ ప్రాజెక్టు అధికారి బి. రాహుల్
- తల్లిదండ్రుల నమ్మకాన్ని విద్యార్థులు వమ్ము చేయొద్దు
- కష్టంగా కాకుండ ఇష్టంగా చదివి మంచి మార్కులు సాధించాలి

**పాల్వంచ ఫిబ్రవరి 25 నవభూమి ప్రతినిధి:** గిరిజన విద్యార్థినీ విద్యార్థులు భవిష్యత్తులో వేసే మొదటి అడుగు ప్రారంభం అయ్యేది పదవ తరగతిలో పొందిన మార్కుల తోటే ఆధారపడి ఉన్నందున శ్రద్ధగా చదివి పరీక్షలు బాగా రాసి అత్యుత్తమ మార్కులతో ఉత్తీర్ణత సాధించినప్పుడే మీరు పడ్డ కష్టానికి ఫలితం దక్కుతుందని ఐటీడీఏ ప్రాజెక్టు అధికారి బి. రాహుల్ అన్నారు. మంగళవారం పాల్వంచ మండలంలోని ఉల్వనూరు గిరిజన సంక్షేమ శాఖ బాలికల ఆశ్రమ పాఠశాలను ఆయన సందర్శించి పదో తరగతి విద్యార్థినిలతో కలిసి ఇంగ్లీష్ సబ్జెక్టు సంబంధించిన పాఠ్యాంశాలను తరగతి గదిలో కూర్చుని పరిశీలించారు. అనంతరం పదో తరగతి విద్యార్థినిలతో ప్రత్యేకంగా సమావేశమై పరీక్షలలో పాటించవలసిన మెలకువల గురించి సూచనలు సలహాలు ఇచ్చారు. అనంతరం ఆయన మాట్లాడుతూ తల్లిదండ్రులు వ్యవసాయం, కూలి పనులు చేసుకుంటూ మీ మీద ఎంతో నమ్మకముతో మా పిల్లలు బాగా చదువుకొని వృద్ధిలోకి వస్తారని ఆశపడతారని, వారి ఆశను నమ్మకాన్ని వమ్ము చేయకుండా శ్రద్ధగా చదువు కొని మీ తల్లిదండ్రులకు మంచి పేరు ప్రఖ్యాతులతో పాటు మీ విద్యాభ్యాసాన్ని పై చదువులు చదవడానికి వెసులుబాటు కల్పించుకోవాలని, పదవ తరగతి తర్వాత ఇంటర్మీడియట్ మార్కులు నీట్, ఎంసెట్ లో వచ్చిన ర్యాంకుల ఆధారంగా మీరు అనుకున్నది చదవడానికి పదవ తరగతి మార్కులు తప్పనిసరిగా అవసరం పడతాయని, అందుకు క్రమశిక్షణతో చదువుకొని మంచి మార్కులు వచ్చేలా కంకణం కట్టుకోవాలన్నారు. అనంతరం కిన్నెరసాని లోని ఆశ్రమ పాఠశాలలో వేదిక్ మాథ్స్ తరగతిని ఉపాధ్యాయురాలు విద్యార్థులకు బోధిస్తున్న తీరును పరిశీలించి, పిల్లల చేత బోర్డుపై వ్రాయించి సంతృప్తి వ్యక్తం చేసిన అనంతరం ఆయన పిల్లలకు సూచనలు ఇస్తూ, గణితం సబ్జెక్టు పై భయాన్ని పోగొట్టడానికి వేదిక్ మ్యాథ్స్ను ప్రవేశపెట్టడం జరిగిందని, పిల్లలు తప్పనిసరిగా లెక్కలు ఎలా చేస్తున్నది సంబంధిత టీచర్ గమనిస్తూ ఉండాలని, పిల్లల క్లాసులో నేర్చుకున్నదే గాక ఇంటికి పోయి ప్రాక్టికల్ గా చేయాలని అన్నారు. ఉదయం సాయంత్రం సూపర్వైజర్ స్టడీ అవర్స్ లో వేద గణితం సంబంధించిన ప్రాక్టీస్ పిల్లల చేత సంబంధిత హెచ్ఎంలు చేయించాలన్నారు. అలాగే ఉలవనూరు, కిన్నెరసాని లో సైన్స్ ల్యాబ్ పరిశీలించి ఎక్స్పైరీ డేట్ అయిపోయిన రసాయనాలు ఏమైనా ఉంటే తీసివేయాలని, సైన్స్ ల్యాబ్ కు సంబంధించిన మెటీరియల్ కావాలంటే తన దృష్టికి తీసుకొని రావాలని పిల్లలకు మాత్రం తప్పనిసరిగా ప్రాక్టికల్ చేయించాలని అన్నారు. ఈ కార్యక్రమంలో దమ్మపేట ఏటీడీవో చంద్రమోహన్, ఉలవనూరు హెచ్ఎం విజయలక్ష్మి, కిన్నెరసాని హెచ్ఎం రామారావు, ఉపాధ్యాయులు తదితరులు పాల్గొన్నారు.









# ఇళ్ళ స్థలాల సాధనకై ఐక్య ఉద్యమం

- 3 జర్నలిస్ట్ యూనియన్ల నిర్ణయం

**ఖమ్మం, నవభూమి ఫిబ్రవరి 25:** ఖమ్మం నియోజకవర్గంలోని ఇళ్ల స్థలాల సాధన కోసం దశలవారిగా పోరాటమే ఏకైక మార్గమని జర్నలిస్టు యూనియన్లు నిర్ణయించాయి. రాష్ట్రప్రభుత్వం గుర్తింపు పొందిన మూడు యూనియన్ల స్టిరింగ్ కమిటి సమావేశం మంగళవారం ఖమ్మం నగరంలోని టిఎన్ జివో భవనంలో జరిగింది. ఖమ్మం నియోజకవర్గంలోని జర్నలిస్టులందరికి ఇళ్ళ స్థలాల కోసం గత ప్రభుత్వం భూమి కేటాయించినప్పటికి జర్నలిస్ట్ హౌజింగ్ సోసైటికి భూమిని కేటాయించే విషయంలో ప్రసుత్త ప్రభుత్వం తాత్సారం చేస్తున్నందుకు నిరసనగా ఉద్యమమే శరణ్యమని మూడు యూనియన్లు భావించాయి. గత ప్రభుత్వంలో మంత్రివర్గ సమావేశం తీర్మాణం చేసి జివోలు జారీ చేసినప్పటికి ప్రస్తుత ప్రభుత్వం వాటిని అమలు చేయడంలో నిర్లక్ష్యం వహిస్తున్నాయని సమావేశం అభిప్రాయపడింది. హైద్రాబాద్ లోని జవహర లాల్ నెహ్రూ జర్నలిస్టు హౌజింగ్ సోసైటి కి సంబంధించిన విషయంలో సుప్రింకోర్టు ఇచ్చిన తీర్పును ఖమ్మం సోసైటికి అన్వయించి ప్రభుత్వం తప్పించుకునే ప్రయత్నం చేస్తుందని ఈ సమావేశం అభిప్రాయపడింది. జర్నలిస్టులకు కేటాయించిన స్థలాన్ని స్థంభాద్రి జర్నలిస్టు హౌజింగ్ సోసైటికి కేటాయించేందుకు ప్రభుత్వం పై వత్తిడి తెచ్చేందుకు ఉద్యమబాట పట్టాలని నిర్ణయించాయి. అందులోభాగంగా మార్చి మొదటి వారంలో మూడు యూనియన్లు,స్థంబాద్రి హౌజింగ్ సోసైటి ఆధ్వర్యంలో విస్తృత స్థాయి సమావేశాన్ని ఏర్పాటు చేసి ఆ తరువాత దశలవారి ఆందోళనకు వెళ్ళాలని ఈ సమావేశం ఏకగ్రీవంగా తీర్మాణించింది. ఈ విషయాన్ని జిల్లాకు చెందిన ముగ్గురు మంత్రుల ద్రుష్టికి



తీసుకేళ్ళీన తరువాత ఆందోళన బాట పట్టాలని మూడు యూనియన్లు ఏకగ్రీవంగా తీర్మాణించాయి. జర్నలిస్టుల కు ఇళ్ళ స్థలాలే సాధనే ఏకైక ఏజెండాగా పోరుబాట పట్టుతామన్నారు. టియుడబ్ల్యుజె ఐజెయు ఎలక్ట్రాకిన్ మీడియా రాష్ట్ర నాయకులు నర్వనేని వెంకట్రావ్ అధ్యక్షతన జరిగిన ఈ సమావేశంలో టియుడబ్ల్యుజె (ఐజెయు)ఖమ్మం జిల్లా అధ్యక్షులు వనం వెంకటేశ్వర్లు,టిజెఎఫ్ జిల్లా కార్యదర్శి చిర్రా రవి, స్థంభాద్రి హౌజింగ్ సోసైటి అధ్యక్షులు కనకం సైదులు, కోశాధికారి వై సాంబశివరావు, టిజెఎఫ్ ఎలక్ట్రానిక్ మీడియా జిల్లా నాయకులు శేట్టి రజనీకాంత్ ,టిడబ్ల్యుజెఎఫ్ నుంచి రాము పాల్గొన్నారు.

# లింగ నిర్ధారణ పరీక్ష చేసే వారిపై కఠిన చర్యలు

### కలెక్టర్ జితేష్ వి పాటిల్



**కొత్తగూడెం ఫిబ్రవరి 25 నవభూమి ప్రతినిధి:** జిల్లా పిసిపిఎన్డిటి బహుళ సభ్యుల సముచిత అధికార కమిటీ సభ్యుల సమావేశం జిల్లా కలెక్టర్ జితేష్ వి పాటిల్ ఆధ్వర్యంలో జిల్లా కలెక్టర్ కార్యాలయంలో మంగళవారం జరిగినది. ఈ సమావేశంలో బార్ అసోసియేషన్ ప్రెసిడెంట్ లక్కినేని సత్యనారాయణ, ఎస్బి ఇన్స్పెక్టర్ నాగరాజు పాల్గొన్నారు. ఈ సమావేశంలో జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి ఎల్ భాస్కర్ మాట్లాడుతూ టి సి పి ఎన్ డి టి ఆక్ట్ అమలు పరచడంలో తీసుకుంటున్న చర్యలు వివరించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ ప్రతి ఒక్క స్కానింగ్ సెంటర్స్ ను తనిఖీలు నిర్వహించి, స్కానింగ్ సెంటర్ మీద నిఘా పెట్టి, లింగ నిర్ధారణ పరీక్ష చేస్తే వారిపై కఠినమైన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. ఫామ్ ఎఫ్ ను ప్రతి గర్భిణీ స్త్రీకి రికార్డ్ చేయాలని సూచించారు. ఈ కార్యక్రమంలో జిల్లా అదనపు కలెక్టర్ శ్రీమతి ఎల్వి విద్యా చందన, జిల్లా డిప్యూటీ జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ సుకృత, ప్రోగ్రాం అధికారి డాక్టర్ చైతన్య, డెమో ఎండి ఫయాజుద్దీన్, ఇతర అధికారులు పాల్గొన్నారు.

# ములకలపల్లి మండలంలో పర్యటించిన జిల్లా కలెక్టర్ జితీశ్ వి పటేల్



**ములకలపల్లి ఫిబ్రవరి 25 నవభూమి:** ములకలపల్లి మండలం మంగపేట ప్రభుత్వ ఆసుపత్రిని సందర్శించిన భద్రాద్రి కొత్తగూడెం జిల్లా కలెక్టర్ జితేశ వి పాటిల్.ఈ సందర్భంగా మట్టి ఇటుకలతో కడుతున్న ప్రహరీ గోడను పరిశీలించారు. పూర్వకాలంలో మనుషులు ఎలా కట్టారో అలా కట్టాలని,భవనశాఖ ఏఈ మరియు డిఈ లకు సూచించారు. అనంతరం ములకలపల్లి మండల ప్రభుత్వ జూనియర్ కాలేజ్ లో చేస్తున్న గ్రౌండ్ మరమ్మతులు గురించి తెలుసుకున్నారు. ఈ కార్యక్రమంలో రెవిన్యూ,పంచాయతీ రాజ్ శాఖ అధికారులు పాల్గొన్నారు.

# ఘనంగా బంధు శారదా వర్ధంతి

### వృద్ధాశ్రమంలో అన్నదానం - పాల్గొన్న ఆల్ పెన్షనర్స్

**భద్రాచలం ఫిబ్రవరి 25 నవభూమి ప్రతినిధి:**–ఆల్ పెన్షనర్స్ అసోసియేషన్ అధ్యక్షులు బంధు వెంకటేశ్వరరావు భార్య బంధు శారద 4వ వర్ధంతి సందర్భంగా స్థానిక సరోజినీ వృద్ధాశ్రమంలో వృద్ధులకు అన్నదానం చేశారు. ఆల్ పెన్షనర్స్ అసోసియేషన్ ఆధ్వర్యంలో ఆమెకు ఘనంగా నివాళు లర్పించారు. ఈ సందర్భంగా సభ్యులు మాట్లాడుతూ. ఆమె లేని లోటు తీరనిది అని వారి కుటుంబ సభ్యులకు ప్రగాఢ సంతాపాన్నీ తెలిపారు.తదుపరి వృద్ధుల ఆశ్రమంలో వృద్ధులతో పాటు వికలాంగులకు అన్నదానం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఆల్ పెన్షన్ అసోసియేషన్ సభ్యులు, వారి కుమారుడు కిరణ్, కోడలు అనిత తదితరులు పాల్గొన్నారు



# జామాయిల్ తోటను అక్రమంగా నరికిన దుండగులు

### ■ ఫిర్యాదు చేసినా పోలీసులు పట్టించుకోలేదు



**టేకులపల్లి ఫిబ్రవరి 25 నవభూమి ప్రతినిధి:** టేకులపల్లి మండలం గంగారం పంచాయతీ సంపత్ నగర్ గ్రామంలోని సర్వేనెంబర్ 33/2/84, పట్టా నెంబర్ 670 లో గల 20 ఎకరాల సాగు భూమిలో రైతు మద్దిపాటి వెంకటేశ్వరరావు సాగు చేసుకుంటున్నా జామాయిల్ తోటను రాత్రి సమయంలో కొందరు వ్యక్తులు నరికి ట్రాక్టర్లు రవాణా చేస్తున్నారని చేయడంతో సమాచారం అందుకున్న రైతు ట్రాక్టర్ ను అడ్డుకున్నాడు. ఈ మేరకు రైతు మద్దిపాటి వెంకటేశ్వరరావు మంగళవారం ప్రెస్ క్లబ్ లో వివరాలు వెల్లడించారు. టేకులపల్లి మండలం సంపత్ నగర్ గ్రామానికి చెందిన వెంకటేశ్వర్లు (78) తన సొంత వ్యవసాయ క్షేత్రంలో గత కొద్ది సంవత్సరాలుగా జామాయిల్ తోటను పండిస్తున్నట్టు తెలిపారు. రైతు స్వగ్రామం పశ్చిమగోదావరి జిల్లా తాడేపల్లిగూడెం మండలం రామన్నగూడెం. ప్రస్తుతం టేకులపల్లి సంపత్ నగర్ నివాసం ఉంటూ, తనకున్న 20 ఎకరాల భూమిలో జామాయిల్ తోటను సాగు చేసి మొదటి పంటను మూడు సంవత్సరాల క్రితం నరికి రెండో పంట చేతికి రావడంతో కోతకు బేరగాళ్లను మాట్లాడుతున్న క్రమంలో తన తోటలో కొందరు తెలియని వ్యక్తులు జామాయిల్ తోటను నరికి ట్రాక్టర్లో తరలిస్తున్నారని సమాచారం రావడంతో తను అక్కడికి వెళ్లి ట్రాక్టర్లను ఆపి విచారించగా, చింతోనిచెలక గ్రామానికి చెందిన ఏలూరు కోటేశ్వరరావు, సంపత్ నగర్ కు చెందిన కొమరం చిట్టిబాబు అనే ఇద్దరు వ్యక్తులు తోట తమదేనని శంకర అనే వ్యాపారితో బేరం మాట్లాడుకుని కూలీల సాయంతో జామాయిల్ మొక్కలు నరికించి ట్రాక్టర్ ద్వారా రవాణా చేశారని తెలిపారు. ఈ విషయంపై ట్రాక్టర్ ఉంటే ఎవరైనా కూలీలను నిలదీయగా మమ్ములను కోటేశ్వరరావు చిట్టిబాబు అనే వ్యక్తులు కూలీలుగా తీసుకొచ్చి ట్రాక్టర్లు కిరాయికి తీసుకొచ్చారని చెప్పారని తెలిపారు. ఈ విషయంపై కాంట్రాక్టర్ శంకర్కు ఫోన్ చేయగా ఆ భూమి యజమానులు ఏలూరు కోటేశ్వరావు, చిట్టిబాబని, తను నాకు లోడును ఐదు లక్షలకు అమ్మారని తెలిపాడు. శంకర్ తెలిపిన దానిపై చిట్టిబాబుకి ఫోన్ చేయగా, మీ మీద ఎస్సీ, ఎస్టీ అట్రాసిటీ కేసులు పెడతామని, మీ అంత చూస్తామని, మీరు ఏమి చేయలేరని, మీరు ఎక్కడినుండో వచ్చి ఏజెన్సీ ప్రాంతంలో వ్యవసాయం చేస్తున్నారని, 170 యాక్ట్ లో ఉన్న భూముల్లో మీరు ఎలా వ్యవసాయం చేస్తారని, నాకు రౌడీ మాములు ఇవ్వకపోతే మీ అంతు తేలుస్తానని, మీ భూములు కబ్జా చేస్తానని బెదిరింపులకు పాల్పడుతున్నాడని ఆరోపించారు. ఈ విషయంపై 100 కి ఫోన్ చేయగా పోలీసులు స్పందించలేదని తెలిపారు. తమ తోటలో ఆక్రమంగా కలపన నరికి తీసుకెళ్తున్న వారిపై స్టేషన్లో ఫిర్యాదు చేయడానికి వెళ్లినా పోలీసులు స్పందించలేదని అన్నారు. ఈనెల 21వ తారీకు సంఘటన జరిగిన నేటి వరకు పోలీసులు కేసు నమోదు చేయకుండా తాత్సారం చేస్తున్నారని రైతు ఆవేదన వ్యక్తం చేశాడు. తన తోటలో దొంగతనం జరిగితే పోలీసులు కనీసం పట్టించుకున్న దాఖలాలు లేవని, 100 రెండు సార్లు ఫోన్ చేసినా కనీసం సంఘటన స్థలానికి వచ్చి బోడు పోలీసులు విచారించలేదని పేర్కొన్నారు. ఇంత జరిగినా కూడా ఆ వ్యక్తులపై ఎలాంటి చట్టపరమైన చర్యలు తీసుకోకుండా కేసు నమోదు చేయడంలో పోలీసులు వెనకాడడం వెనక తమకు న్యాయం జరగదేమోనని సంశయం వ్యక్తం చేశారు. ఇప్పటికైనా పోలీసులు తన తోటను ధ్వంసం చేసి, ఫలసాయాన్ని దోచుకుని వెళ్తున్న దొంగలపై కేసు నమోదు చేసి చట్టపరమైన చర్యలు తీసుకోవాలని తనకు న్యాయం చేయాలని విజ్ఞప్తి చేశారు.

# రాష్ట్ర స్థాయిలో కబడ్డీ క్రీడల్లో ప్రతిభ

### ■ జ్యోతిరావు పూలే బాలుర పాఠశాల విద్యార్థి



**అశ్వారావుపేట రూరల్ ఫిబ్రవరి 25 నవభూమి:**–భద్రాద్రి కొత్తగూడెం జిల్లా, అశ్వరావుపేట లో గల జ్యోతిరావు పూలే బాలుర పాఠశాలకు చెందిన కే అశోక్ కుమార్ రాష్ట్ర కబడ్డీ క్రీడలో ఎంపిక కావడం జరిగింది. కె అశోక్ కుమార్ అశ్వరావుపేట లో గల జ్యోతిరావు పూలే బాలుర పాఠశాలలో పదో తరగతి చదువుతున్నాడు. ఎంపిక కాబడిన ప్రశంసా పత్రాన్ని జ్యోతిరావు పూలే బాలుర పాఠశాల ప్రిన్సిపాల్ రేణుక రాణి చేతుల మీదుగా అశోక్ కుమార్ కి అందజేశారు. ప్రిన్సిపాల్ రేణుక రాణి మాట్లాడుతూ మా పాఠశాలకు చెందిన అశోక్ కుమార్ మండల స్థాయి నుంచి జిల్లా స్థాయికి, జిల్లా స్థాయి నుండి రాష్ట్రస్థాయికి వెళ్లడానికి ఎంతో కృషి చేశాడు. ఎంతో పేద కుటుంబంలో జన్మించిన అశోక్ కుమార్ క్రీడలపట్ల



మరియు చదువు పట్ల అత్యంత ఆసక్తి కలిగి ఉంటాడు. మట్టిలో మాణిక్యం అన్నట్లుగా సాధారణ స్థాయి నుండి మ్యాట్ మీద ఆడే స్థాయికి ఎదిగినందుకు చాలా సంతోషం అన్నారు. కష్టపడే వ్యక్తిత్వం, ఆ వ్యక్తిత్వమే ఈరోజు రాష్ట్ర స్థాయిలో ఎంపిక అయ్యేలా చేసింది అందుకు మాకు మా సిబ్బందికి చాలా సంతోషకరం అన్నారు. అలాగే అశోక్ కుమార్ కు ఉన్న ఆసక్తిని గమనించి క్రీడలకు సంబంధించిన నియమ నిబంధనల విషయంలో గానీ ఆడే విధానంలో లోటుపాట్లను చక్కగా వివరిస్తూ మా పాఠశాల పీఈటి వసంత్ కూడా తన వంతు పాత్ర పోషించారు అన్నారు.

# మహాశివరాత్రికి ముస్తాబైన శివాలయాలు



**ఎర్రుపాలెం,నవభూమి,ఫిబ్రవరి 26:** మహా శివరాత్రి పర్వదినం సందర్భంగా ఆలయ కమిటీల ఆధ్వర్యంలో వివిధ రంగులతో, విద్యుత్ దీపాలతో శివాలయాలను అలంకరించి ముస్తాబు చేశారు. జమలా పురం శ్రీ వెంకటేశ్వం స్వామివారి సన్నిధి లోని శివాలయంను రంగురంగుల దీపాలతో ఆలయ సిబ్బంది అలంక రించారు. సదాశివుని గుట్టపై ఉన్న శివాలయమును ఆలయ కమిటీ సభ్యులు విద్యుత్ దీపాలతో అలంకరించి ప్రత్యేక ఏర్పాట్లు చేశారు. వెంకటాపురం గ్రామంలో శివాలయం ఆలయ కమిటీ అధ్యక్షులు వెన్నపూస కృష్ణారెడ్డి ఆధ్వర్యంలో రంగురంగుల దీపాలతో అలంకరించి మహా శివరాత్రి సందర్భంగా ప్రత్యేక పూజలు, కార్యక్రమాలు నిర్వ హించడానికి సిద్ధంచేశారు.బనగాండ్ల పాడులోని శ్రీ దుర్గామల్లేశ్వరస్వామి ఆలయంలో ఆలయ కమిటీ అధ్యక్షులు యన్నం పిచ్చిరెడ్డి ఆధ్వర్యంలో మహా శివరాత్రి ఉత్సవానికి ఆలయాన్ని ముస్తాబు చేశారు.ఈ సందర్భంగా జమలాపురం ఆలయ ప్రధాన అర్చకులు ఉప్పల శ్రీనివాస శర్మ మాట్లాడుతూ ప్రతినెల కృష్ణ చతుర్దశి రోజున శివరాత్రి వస్తుందని దీనిని మనం మాస శివరాత్రి అంటామని తెలిపారు. మహాశివరాత్రి రోజు శివుని ఆలయాల్లో విశేష పూజలు రుద్రాభిషేకములు, శివకళ్యాణములు ప్రత్యేకంగా నిర్వహిస్తారని అన్నారు. మాఘ బహుళ చతుర్దశి నాడు వచ్చే మహాశివరాత్రి పర్వదినం చాలా పవిత్ర మైనదని శ్రీనివాస్ శర్మ తెలిపారు.శివుడు బ్రహ్మరూపం నుండి లింగ రూపంలోకి అవతరించిన రోజుని మహాశివరాత్రిగా మనం జరుపుకుంటామని అన్నారు. శివపురాణం ప్రకారం శివుడు పార్వతీదేవి వివాహం జరిగింది కూడా మహా శివరాత్రి రోజునేనని పురాణాలు చెబుతున్నాయని అన్నారు. మాఘమాసం శుక్లపక్షం చతుర్దశి రోజున మనమంతా సంతోషంగా మహా శివరాత్రి పర్వదినాన్ని జరుపుకుంటామని అన్నారు.జమలాపురం ఆలయంలో రాత్రికి శివకళ్యాణం అంగరంగ వైభవంగా నిర్వహించడం జరుగుతుందని భక్తులు అధిక సంఖ్యలో పాల్గొనాలని తెలిపారు. శివాలయంలో ఈ రోజున శివ దంపతు లను దర్శించుకున్న అందరికీ సకల సౌఖ్యులు,సౌభాగ్యాలు కలుగుతాయని అన్నారు.

## గోశాలలో పశు వైద్య శిబిరం



**భద్రాచలం పిబ్రవరి 25 నవభూమి ప్రతినిధి:** ఐ టి సీ బంగారుభవిష్యత్ ప్రోగ్రాం. ద్వారా బైఫ్ స్వచ్ఛంద సంస్థ భద్రాచలం రామాలయం గోశాలలో ఉచిత పశు వైద్య శిబిరం నిర్వహించారు. డాక్టర్ వలి బాబా ఆధ్వర్యంలో గోశాలలోని ఆవులలో ఎదకురాని, చూడి నిలువని పశువులని గుర్తించి 24 అవులకు గర్భకోశ వ్యాధులకు, సామాన్య వ్యాధులకు చికిత్సలు అందజేశారు. 28 దూడలకు నట్టలనివారణ మందులు తాగించారు. ఇట్టి కార్యక్రమంలో ఐటీసీ బంగారు భవిష్యత్ ప్రోగ్రాం ఎక్సుక్యూటివ్ గీత ప్రవళిక, రామాలయం ఏఈఓ భవానీ రామకృష్ణ, గోశాల ఇంచార్జి శ్రీనివాస రెడ్డి, సీనియర్ అసిస్టెంట్, సదయ్య బైఫ్ సంస్థ క్షేత్ర అధికారి, హరినాధ్, ఆనంద్ లు పాల్గొన్నారు

# రికవరీ చేసిన 170 ఫోన్లను బాధితులకు అందజేసిన జిల్లా ఎస్పీ రోహిత్ రాజు

- **పోలీస్ అధికారులు, సిబ్బందిని ప్రశంసించిన జిల్లా ఎస్పీ**

**కొత్తగూడెం ఫిబ్రవరి 25 నవభూమి ప్రతినిధి:**–జిల్లా వ్యాప్తంగా అన్ని పోలీస్ స్టేషన్ల పరిధిలో మొబైల్ ఫోన్లను పోగొట్టుకున్న భాదితులకు సి ఈ ఐ ఆర్ పోర్టల్ ద్వారా రికవరీ చేసి తిరిగి వారికి అందజేస్తున్నామని జిల్లా ఎస్పీ రోహిత్ రాజు తెలిపారు.జిల్లా వ్యాప్తంగా పోలీస్ స్టేషన్ల పరిధిలో పోర్టల్ ద్వారా అందుకున్న ఫిర్యాదులతో బాధితులు కోల్పోయిన మొబైల్ ఫోన్లను రికవరి చేస్తూ,గత రెండు నెలల వ్యవధిలో మొబైల్ ఫోన్లను పోగొట్టుకున్న 170 మంది భాధితులకు మంగళవారం జిల్లా ఎస్పీ కార్యాలయంలో తిరిగి వారి ఫోన్లను అప్పగించారు .మొబైల్ ఫోన్లను పోగొట్టుకున్న బాధితులు వెంటనే సీఈ ఐ ఆర్ పోర్టల్ లో ఆన్లైన్ ద్వారా అడిగిన అన్ని రకాల వివరాలను కచ్చితంగా నమోదు చేసుకుంటే సంబంధిత పోలీస్ స్టేషన్ నుండి తిరిగి వారి మొబైల్ ఫోన్లను ట్రాక్ చేసి కనిపెట్టడం జరుగుతుందని తెలియజేశారు. కావున ఎవరైనా తమ మొబైల్ దొంగిలించబడినా,పోగొట్టుకున్నా వెంటనే సి ఈ ఐ ఆర్ పోర్టల్ ద్వారా తిరిగి వారి మొబైల్ ఫోన్లను పొందవచ్చున్నారు.పోగొట్టుకున్న మొబైల్ ఫోన్ ను అవతల వ్యక్తి వినియోగించాలని ప్రయత్నించినప్పుడు మాత్రమే ఆ మొబైల్ ను ట్రేస్ చేయగలమన్నారు. ఈ సందర్భంగా బాధితుల మొబైల్ ఫోన్లను కనిపెట్టి వారికి అందజేయడంలో కృషి చేసిన జిల్లా పోలీస్ అధికారులు మరియు




సిబ్బందిని ఎస్పీ అభినందించారు.అనంతరం వారికి ప్రశంసా పత్రాలను అందజేశారు. ఈ కార్యక్రమంలో ఎస్బి ఇన్స్పెక్టర్ నాగరాజు, ఐటి సెల్ ఇంచార్జి సీఐ నాగరాజు రెడ్డి, ఐటి సెల్ సభ్యులు విజయ్, నవీన్, మహేష్ పాల్గొన్నారు

## సత్యనారాయణపురం చర్చిలో ప్రత్యేక ప్రార్థనలు



**ఎర్రుపాలెం,నవభూమి,ఫిబ్రవరి 26:** మండల పరిధిలోని సత్యనారాయణ పురం గ్రామంలోని ప్రభుయేసు ప్రార్థన మహిమమందిరంలో సోమవారం రాత్రి ప్రత్యేక ప్రార్థనలు నిర్వహించారు.వారు నిర్వహించిన ప్రార్థనకూటములకు కేరళ రాష్ట్రం నుండి గెల్గాల్ గాస్పాల్ చర్చ్ పాస్టర్ కేకే రాజన్ హాజరయ్యారు.కేకే రాజన్ సత్యనారాయణపురం చర్చి సంఘస్తులతో కలిసి ప్రత్యేక ప్రార్థనలు, కూటములు నిర్వహించారు.ఈ సందర్భంగా సత్యనారాయణపురం చర్చి సంఘ పెద్దలు,పాస్టర్ బర్మబాష్,రవి కుమార్,శీలం వరప్రసాద్,బండ్ల ఆత్మ ప్రసాద్,దోమందుల సామేలు,పిట్ల శివయ్య,మోదుగు వెంకటేశ్వర రావు, మోషే,యేసు రత్నం,బాల్ రెడ్డి తదితరల ఆధ్వర్యంలో కేకే రాజన్ ను సంఘస్తులు ఘనంగా సన్మానించి జ్ఞాపకను అందించారు.

## కళ్యాణ మండప పనులను పరిశీలించిన తుళ్లూరు కోటేశ్వరరావు





**ఎర్రుపాలెం,నవభూమి,ఫిబ్రవరి 26** :తెలంగాణ తిరుపతిగా ప్రసిద్ధిగాంచిన స్వయంభు జమలాపురం వెంకటేశ్వర స్వామి వారి ఆలయ ప్రాంగణంలో గ్రామానికి చెందిన ఖమ్మం కెఎన్ఆర్ గ్రానైట్స్ అధినేత తుళ్లూరు కోటేశ్వరరావు నిర్మలాకుమారి దంపతుల నిర్మిస్తున్న కళ్యాణ మండపం పనులను మంగళ వారం దాత తుళ్లూరు కోటేశ్వరరావు ఆలయ ప్రధాన అర్చకులు ఉప్పల శ్రీనివాస్ శర్మ గ్రామస్తులతో కలిసి పరిశీలించారు.మండపంలో జరుగుతున్న పనులు పరిశీలించి త్వరగా పూర్తి చేసే విధంగా ఆదేశించారు.సుమారు15 వేల మంది భక్తులు ఈ కార్యక్రమానికి వచ్చే అవకాశం ఉందని వారందరికీ మండప ప్రారంభోత్సవం అనంతరం జరిగే కలిశ స్థాపన,స్వామివారి కళ్యాణాన్ని తిల కించేందుకు సౌకర్యవంతంగా ఉండే విధంగా ఏర్పాటు చేస్తున్నట్లు తెలిపారు. భక్తులంతా కళ్యాణాన్ని తిలకించేందుకు స్క్రీన్లు ఏర్పాట్లు చేస్తున్నట్లు తెలిపారు. అదేవిధంగా మండప ప్రారంభోత్సవానికి సంబంధించిన వాల్ పోస్టర్స్,కరపత్ర ములు,ఆహ్వాన పత్రములు కార్యక్రమం గురించిభక్తులకు తెలిసేవిధంగా ఇప్పటికే గ్రామాల్లో అందజేయడం జరిగిందన్నారు. వివిధ పట్టణ,మండల కేంద్రాల్లో పేక్షిలను ఏర్పాటు చేయటం జరిగిందన్నారు.వచ్చే భక్తులకు ఎటువంటి అసౌకర్యం కలగ కుండా ఏర్పాట్లను చేస్తున్నట్లు తెలిపారు. జమలాపురం గ్రామస్తులంతా ఈ ప్రారంభోత్సవ కార్యక్రమంలో భాగస్వాగ స్వాములై కార్యక్రమాన్ని విజయవంతం చేయాలన్నారు.కళ్యాణ మండప ప్రారంభోత్సవానికి రావాలని దాత కోటేశ్వరరావు స్వయంగా ఆహ్వాన పత్రములను భక్తులకు అందించారు. ఆలయ ప్రధాన అర్చకులు శ్రీనివాస శర్మ మాట్లాడుతూ ఎంతో సుందరంగా,చాలా పెద్దగా ఈ విధమైన కళ్యాణ మండపంను భక్తులు (వకుళామాత స్టేడియం) నిర్మించి ఆలయానికి బహుకరించడం ఎంతో శుభ పరిమాణం అని అన్నారు.కోటేశ్వరరావు– నిర్మల కుమారి దంపతులు ఆలయానికి మహారాజ పోషకులని ఆలయంలోఎటు వంటి అవసరం ఉన్న వెంటనే స్పందించి ఏర్పాటు చేస్తున్న వారి కుటుంబాన్ని,వారి వ్యాపారాలను ఆ వెంకటేశ్వరస్వామి వారు సదా ఆశీర్వదించాలని కోరారు.ఈ కార్యక్రమంలో తెలంగాణ రాష్ట్ర సర్పంచు ల సంఘం గౌరవ అధ్యక్షులు పుసులూరి నరేంద్ర,జిల్లా యువజన కాంగ్రెస్ నాయ కులు వేజెండ్ల సాయి కుమార్,రమేష్, లక్కిరెడ్డి వెంకట నారాయణరెడ్డి, సుఖవాసి రమేష్,ప్రసాద్,గొల్లపూడి వెంకటేశ్వర రావు,సామినేని చెన్నకేశవ రావు,బొర్రా మురళితదితరగ్రామస్తులు పాల్గొన్నారు.

## పెసర వరి క్షేత్రాలను పరిశీలించిన వ్యవసాయ అధికారులు

**మంచిర్యాల జిల్లా భీమారం ప్రతినిధి ఫిబ్రవరి 25 (నవభూమి):**–భీమారం మండల కేంద్రం లోని ఖాజిపల్లి మరియు అంకుషాపూర్ శివారులోని పెసర మరియు వరి క్షేత్రాలను సందర్శించిన వ్యవసాయ అధికారి అత్తే సుధాకర్ మరియు వ్యవసాయ విస్తరణ అధికారి అరుణ్ కుమార్..

# ఇండియన్ బ్రిలియంట్ ఒలంపియాడ్ జిల్లా టాపర్స్‌గా రెజొనెన్స్ స్కూల్ శ్రీనగర్ విద్యార్థులు

- **విద్యార్థులను అభినందించిన డైరెక్టర్ కొండా శ్రీధర్‌రావు**

**ఖమ్మం నవభూమి ఫిబ్రవరి 25:** స్థానిక రెజొనెన్స్ స్కూల్ శ్రీనగర్ విద్యార్థులు భువనచంద్ర, జస్మితలు ఇండియన్ బ్రిలియంట్ ఒలంపియాడ్ ఫోటి పరీక్షలలో పాల్గొని తమ సత్తా చాటి ఖమ్మం జిల్లా టాపర్స్‌గా విజయకేతనం ఎగరవేసి రాష్ట్ర స్థాయికి ఎంపికైన సందర్భంగా వారిని స్కూల్ డైరెక్టర్స్ కొండా శ్రీధర్‌రావు, కొండా కృష్ణవేణి మంగళవారం అభినందించారు. ఈ సందర్భంగా స్కూల్ డైరెక్టర్ కొండా శ్రీధర్‌రావు మాట్లాడుతూ విద్యార్థులను అన్ని ఫోటీ పరీక్షలలో టాపర్స్‌గా నిలబెట్టడానికి అద్భుతమైన ప్రణాళిక, నిరంతర అన్వేషణ, నిష్ణాతుల్కైన ఉపాధ్యాయ భోదన బృందంతో రెజొనెన్స్ స్కూల్ శ్రీనగర్ విద్యార్థులకు నాణ్యమైన విద్యను, నైపుణ్యాలను, సాంకేతిక పరిజ్ఞానాన్ని, ఇంగ్లీష్ స్కిల్స్, మ్యాథ్స్ మరియు సైన్స్ స్కిల్స్‌ను అందిస్తున్నామని తెలియజేస్తూ జిల్లా టాప్స్‌ంగా నిలిచిన భువనచంద్ర, జస్మితలు అభినందించి ఆశీర్వదించారు. రెజొనెన్స్ స్కూల్ శ్రీనగర్ విద్యార్థులు అన్ని రంగాలలో నైపుణ్యాలు సాధించడానికి మంచి ప్రణాళికలు అమలుపరుస్తున్నామని వివిధ పోటీలలో విద్యార్థులు విజయాలను సాధిస్తూ, తమ సామర్థ్యాన్ని సాధిస్తూ ఆవిష్కరణలకు ముఖద్వారంగా నిలుస్తున్నారని తెలియజేస్తూ ఒలంపియాడ్ ఫోటీ పరీక్షలకు విద్యార్థులను సిద్ధం చేసిన ఉపాధ్యాయులను అభినందించారు. స్కూల్ డైరెక్టర్ కొండా కృష్ణవేణి మాట్లాడుతూ జిల్లా టాపర్స్‌గా ఎంపికవడం పట్ల ఆనందం వ్యక్తపరుస్తూ ప్రతి విద్యార్థిలోని శక్తిసామర్థ్యాలను వెలికితీస్తూ వారి లక్ష్యాలు సాధించేలాగా తీర్చిదిద్దుతున్నామని తెలియజేస్తూ విజయం సాధించిన విద్యార్థులకు అభినందనలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో స్కూల్ ప్రిన్సిపాల్, ఉపాధ్యాయులు, ఉపాధ్యాయేతర సిబ్బంది పాల్గొని అభినందనలు తెలియజేశారు.



# ఆర్థిక అక్షరాస్యత - మహిళా సాధికారితపై 28వ తేది వరకు వారోత్సవాలు

## పోస్టర్ ఆవిష్కరించిన కలెక్టర్ జితేష్ వి. పాటిల్




**కొత్తగూడెం ఫిబ్రవరి 25ళనవభూమి ప్రతినిధి:** రిజర్వ్ బ్యాంక్ ఆఫ్ ఇండియా ఆదేశాల మేరకు ఆర్థిక అక్షరాస్యత - మహిళా సాధికారత పై ఫిబ్రవరి 24 నుండి 28 వ తేది వరకు వారోత్సవాలు నిర్వహిస్తున్నామని, ఈ కార్యక్రమంలో భాగంగా రిజర్వ్ బ్యాంక్ ఆఫ్ ఇండియా ప్రచురించిన పోస్టర్ ను జిల్లా కలెక్టర్ జితేష్ వి పాటిల్ ఆవిష్కరించారు. ఆర్థిక అక్షరాస్యత సమాజంలో ప్రతి ఒక్కరికీ అవసరమని ముఖ్యంగా మహిళలు ఆర్థిక వ్యవహారాల్లో అవగాహన కలిగి ఉండడం ద్వారా త్వరితగతిన ఆర్థిక ప్రగతి సాధించవచ్చు అన్నారు. మహిళల కొరకు ఆర్థిక ప్రణాళిక, పొదుపు మరియు నష్ట నివారణ చర్యలు, ఆర్థిక పరిపుష్టికి రుణాలు పొందడం తదితర అంశాలపై గృహిణులు, ఉద్యోగినులు, స్వయం ఉపాధి పొందాలనుకునే మహిళలకు, కళాశాల విద్యార్థినులకు అన్ని బ్యాంక్ శాఖలు, ఆర్థిక అక్షరాస్యత కేంద్రాల ద్వారా అవగాహన కార్యక్రమాలు నిర్వహించాలని, స్వయం ఉపాధి పొందాలనుకునే మహిళలకు బ్యాంక్ అధికారులు విరివిగా రుణాలు ఇవ్వాలని కలెక్టర్ సూచించారు. ఈ కార్యక్రమంలో లీడ్ డిస్ట్రిక్ట్ మేనేజర్ రామిరెడ్డి, కలెక్టరేట్ మహిళా ఉద్యోగులు పాల్గొన్నారు.

# ఉపాధ్యాయ అధ్యాపకుల ఎమ్మెల్సీ ఎన్నికల్లో గెలిపించాలి

## ■ నల్గొండ, వరంగల్, ఖమ్మం ఎమ్మెల్సీ అభ్యర్థి అలుగుబెల్లి నరసింహారెడ్డి




**భద్రాచలం ఫిబ్రవరి 25 నవభూమి ప్రతినిధి:** స్థానిక యుటిఎఫ్ ఆఫీస్ భద్రాచలం నందు టీఎస్ యుటిఎఫ్ మరియు టి పి టి ఎఫ్ ఉమ్మడి సంఘాల ఆధ్వర్యంలో ప్రెస్ మీట్ ఏర్పాటు చేయడం జరిగింది. ఈ సందర్భంగా టిఎస్ యుటిఎఫ్ రాష్ట్ర కార్యదర్శి బి రాజు మాట్లాడుతూ 2019 మార్చి 22న జరిగిన ఉమ్మడి నల్గొండ, వరంగల్, ఖమ్మం ఎమ్మెల్సీ ఎన్నికలలో గెలిచిన ఎమ్మెల్సీ అలుగుబెల్లి నర్సిరెడ్డి నాటినుండి ఉపాధ్యాయుల అధ్యాపకుల గొంతుకగా పనిచేశారని తెలియజేశారు. తెలంగాణ రాష్ట్రంలో మొదటి పిఆర్సి ఆలస్యం అవుతున్న సందర్భంలో ఇందిరా పార్కులో ఒకరోజు నిరాహార దీక్ష చేసి 30% ఫిట్మెంట్తో పిఆర్సి అమలు చేయించడంలో నర్సిరెడ్డి. తీవ్రంగా కృషి చేశారని తెలియజేశారు. -పిఆర్సి లో మొదటిసారిగా కాంట్రాక్ట్ ఔర్ సోర్సింగ్ ఉద్యోగులందరికీ ఫిట్మెంట్ వర్తించేలా కృషి చేశారని తెలియజేశారు. ఉపాధ్యాయుల ప్రమోషన్స్ కు టెట్ ప్రధాన అడ్డంకిగా ఉన్న సమయంలో ఎన్ సి టి ఈ చైర్మన్ తో మాట్లాడి ఆ సమస్యను పరిష్కరించాలని తెలియపరిచారు. గిరిజన సంక్షేమ శాఖలో బదిలీలు పదోన్నతులు జరుగుటలో ఎమ్మెల్సీ కృషి ఉందని తెలియపరిచారు. తెలంగాణ వ్యాప్తంగా పాఠశాలలో సర్వీస్ పర్సన్లు నియమించాలని మూడు సంవత్సరాలుగా ఎమ్మెల్సీ నర్సిరెడ్డి. శాసన మండలిలో మాట్లాడి సమస్య పరిష్కారానికి కృషి చేశారని తెలియజేశారు. -పాఠశాలలో విద్యుత్ బిల్లులు రాష్ట్ర ప్రభుత్వం చెల్లించే విధంగా నిర్ణయం తీసుకోవడంలో ఎమ్మెల్సీ అలుగుబెల్లి నర్సిరెడ్డి. కృషి ఉందని తెలియపరిచారు. రాష్ట్రంలో ఉన్న ఐదు రకాల గురుకులాలలో బదిలీలు పదోన్నతులు షెడ్యూలు జారీ చేయించడంలో ఎమ్మెల్సీ కృషి ఫలితంగానే జరిగాయని తెలియజేశారు. కేజీబీవీ ఉపాధ్యాయులకు రెండుసార్లు జీతాలు పెంచడంలో, మూడుసార్లు బదిలీలు కల్పించడం లో, ఎండాకాలం జీతం ఇప్పించడంలో, ఆటో రెన్యువల్ చేయించడంలో ,ఎమ్మెల్సీ ఓటు హక్కును ఇప్పించడంలో ఎమ్మెల్సీ కృషి పట్టుదల ఉన్నాయని తెలియజేయడం జరిగింది. రాష్ట్రంలో పనిచేస్తున్న జూనియర్ లెక్చరర్స్ బదిలీలు జరిపించడంలో కాంట్రాక్ట్ లెక్చరర్స్ ను రెగ్యులర్ చేయించడంలో గెస్ట్ లెక్చరర్ సమస్యలను పరిష్కరించడంలో ఎమ్మెల్సీ విజయవంతమయ్యారని తెలియజేశారు. ఉపాధ్యాయుల సమస్యల పరిష్కారం కోసం నల్లగొండ నుండి ప్రగతి భవన్ వరకు నాలుగు రోజులు పాదయాత్ర చేయడం జరిగిందని తెలియజేశారు. ఈ సందర్భంగా టి పి టి ఎఫ్ రాష్ట్ర బాధ్యులు ఎం. రామాచారి మాట్లాడుతూ ఎమ్మెల్సీ ఎన్నికల్లో తిరిగి అలుగుబెల్లి నర్సిరెడ్డి ని గెలిపిస్తే సిపిఎస్ రద్దు కొరకు అసెంబ్లీ బయట లోపల పోరాటం చేస్తారని, రాష్ట్రంలో ఖాళీగా ఉన్న మండల విద్యాధికారి జిల్లా ఉప విద్యాధికారి జిల్లా విద్యాధికారి డైట్ లెక్చరర్స్ పోస్టులను ప్రమోషన్ ద్వారా భర్తీ చేసే బాధ్యత నర్సిరెడ్డి గారు తీసుకుంటారని, అసంబద్ధంగా ఉన్న గురుకులాల సమయాలను మార్పు చేస్తారని, కేజీబీవీ లో పనిచేస్తున్న ఉపాధ్యాయులకు మినిమం టైం స్కేల్ కోసం కృషి చేస్తారని ,కేజీబీవీ లలో కేర్ టేకర్లను నియమించడంలో కృషి చేస్తారని తెలియజేశారు. గిరిజన సంక్షేమ శాఖలో పనిచేస్తున్న ఉపాధ్యాయులు పండిట్ పిటి పోస్టులను అప్గ్రేట్ చేయించే బాధ్యత మరియు కాంటాక్ట్ టీచర్లకు మినిమం టైమ్ స్కేల్ వచ్చే విధంగా ఎమ్మెల్సీ కృషి చేస్తారని తెలియజేశారు. ప్రతి జూనియర్ కాలేజీలకు నిర్వహణ గ్రాంట్ ను ప్రభుత్వం నుండి ఇప్పించుటకు ఎమ్మెల్సీ కృషి చేస్తారని మరొకమారు ఎమ్మెల్సీ నర్సిరెడ్డిని గెలిపించాలని ఉపాధ్యాయులను కోరడం జరిగింది. ఈ కార్యక్రమంలో టిఎస్ యుటిఎఫ్ జిల్లా అధ్యక్షులు బి మురళీమోహన్, ప్రధాన కార్యదర్శి ఎం వెంకటేశ్వర్లు, టి పి టి ఎఫ్ జిల్లా ప్రధాన కార్యదర్శి బి రాజు, టీఎస్ యుటిఎఫ్ జిల్లా కార్యదర్శి ఎస్ శైలజ, ఎస్ విజయ్ కుమార్, టీఎస్ యుటిఎఫ్ మండల అధ్యక్షుడు కొమరం శ్రీనివాస్ తదితరులు పాల్గొనడం జరిగింది.

# గొల్లపూడి వారి వివాహ రిసెప్షన్‌లో మంత్రి తుమ్మల

## ■ ఆశీర్వదించిన ఎమ్మెల్యేలు కూనంనేని, కోరం, జారె



**పాల్వంచ టౌన్ ఫిబ్రవరి 24 నవభూమి ప్రతినిధి:** ఉమ్మడి ఖమ్మం జిల్లాలో పేరున్న కృష్ణవేణి - త్రివేణి విద్యా సంస్థల వారి వివాహ రిసెప్షన్ సోమవారం పాల్వంచ సుగుణా గార్డెన్స్ లో ఘనంగా జరిగింది. విద్యా సంస్థల డైరెక్టర్ గొల్లపూడి జగదీష్ - రాధారాణి ల కుమారుడు వీర వేంకట రాకేష్ వివాహం లక్ష్మీ ప్రణీత తో ఆదివారం ఉదయం గుంటూరు జిల్లా మంగళగిరిలో ఘనంగా జరిగింది. సోమవారం రాత్రి పాల్వంచలో రిసెప్షన్ జరిగింది. రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు సోమవారం మధ్యాహ్నం గొల్లపూడి జగదీష్ ఇంటికి వెళ్ళి వధూవరులను ఆశీర్వదించారు. మంత్రి తుమ్మల కు జగదీష్ కుటుంబ సభ్యులు ఘనంగా స్వాగతం పలికారు. వివాహానికి ముందు మరో మంత్రి రాష్ట్ర రెవెన్యూ శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి కూడా గొల్లపూడి జగదీష్ ఇంటికి వచ్చి వరుడు రాకేష్ ను ఆశీర్వదించారు. రాత్రి సుగుణా గార్డెన్స్ లో జరిగిన వివాహ రిసెప్షన్ కి కొత్తగూడెం ఎమ్మెల్యే, సిపిఐ పార్టీ రాష్ట్ర కార్యదర్శి కూనంనేని సాంబశివరావు, సిపిఎం పార్టీ రాష్ట్ర మాజీ కార్యదర్శి తమ్మినేని వీరభద్రం, ఇల్లెందు ఎమ్మెల్యే కోరం కనకయ్య, అశ్వారావుపేట ఎమ్మెల్యే జారె ఆదినారాయణ, మాజీ ఎమ్మెల్యే బాణోత్తదితరులు హరిప్రియ లు హాజరై నూతన వధూవరులను ఆశీర్వదించారు. రాష్ట్ర నీటిపారుదల శాఖ కార్పోరేషన్ చైర్మన్ మువ్వా విజయ్ బాబు, డిసిసిబి డైరెక్టర్ తుళ్ళూరు బ్రహ్మయ్య, సిపిఐ పార్టీ జిల్లా కార్యదర్శి సాబీర్ పాషా, సిపిఎం పార్టీ జిల్లా కార్యదర్శి మచ్చా వెంకటేశ్వర్లు, నాయకులు సాయిబాబా, బి.వెంకట్, అన్నవరపు కనకయ్య, కాంగ్రెస్ నాయకులు ఎడవల్లి కృష్ణ, ఇల్లెందు మున్సిపల్ మాజీ చైర్మన్ దమ్మాలపాటి వెంకటేశ్వరరావు, ఉమ్మడి ఖమ్మం జిల్లాలోని పలువురు విద్యా సంస్థల అధినేతలు, పలువురు డాక్టర్ లు, నవభూమి దినపత్రిక స్టేట్ బ్యూరో చీఫ్ తుమ్మలపల్లి ప్రసాద్ తదితరులు హాజరై నూతన వధూవరులను







ఆశీర్వదించారు. కృష్ణవేణి - త్రివేణి విద్యా సంస్థల యాజమాన్య భాగస్వాములు మాచవరపు కోటేశ్వరరావు, వీరేందర్, వెంకటేశ్వరరావు, మురళి తదితరులు అందరూ దగ్గర ఉండి అతిధులకు స్వాగతం పలికారు.





